వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 8, డిసెంబర్ , 2023 16 పేజీలు

## పిహెచ్‌సిలను సందర్శించిన డిఎంహెచ్ఓ



16లో..

# సీతక్క అనే నేను... త్రికరణ శుద్ధితో...




- గిరిజన సంక్షేమ శాఖా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన దనసరి అనసూయ సీతక్క
- నక్సలైట్ నుండి గిరిజన శాఖ మంత్రిగా ఎదిగిన సీతక్క
- కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానుల్లో వెల్లివిరిసిన ఆనందం

2 లో..

ములుగు, డిసెంబర్ 7, ప్రభాతవార్త : ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి దనసరి అనసూయ (సీతక్క) ములుగు అసెంబ్లీ స్థానానికి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నాగజ్యోతిపై పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుపొందారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారం చేపట్టడం, ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ఎన్నిక కావడంతో ఆయన కేబినేట్‌లో సీతక్కకు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పదవి దక్కింది. హైదరాబాద్‌లోని లాల్ బహదూర్ స్టేడియంలో జరిగిన ముఖ్యమంత్రితో పాటు మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో సీతక్క గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసింది.

# రాష్ట్ర కేబినెట్‌లో కొండాకు చోటు




- స్త్రీ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిగా కొండా సురేఖ
- ఓరుగల్లు ఉమ్మడి కాంగ్రెస్‌లో నయాజోష్
- సంబరాల్లో అనుచరులు, కార్యకర్తలు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: కాంగ్రెస్ అధిష్టానానికి విధేయులు... నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్‌కు నేడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నమ్మకస్తులుగా తెలుగు రాష్ట్రాలకు సుపరిచితులుగా పేరున్న కొండా దంపతులు మాట తప్పరు... మడమ తిప్పరు... పట్టుదలకు మారుపేరు తెగించి కొట్లాడటమే వారి నైజం. ఆపదలో ఆపద్బాందవులై ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటారని ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో పేరున్న కొండా సురేఖ మురళీధర్‌రావులకు సీఎం రేవంత్ రాష్ట్ర క్యాబినెట్‌లో ఓరుగల్లు నుండి చోటుదక్కింది. కాంగ్రెస్ అధిష్టానం ఆశీస్సులతో గురువారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర స్త్రీ శిశుసంక్షేమ మంత్రిగా కొండా సురేఖ ప్రమాణ స్వీకారం చేశారు.

8లో..

## మత్తు పదార్థాల వినియోగాన్ని నియంత్రించాలి



16లో..

ప్రభాతవార్త- సుబేదారి: సమాజ ప్రగతికి అడ్డంకిగా మారుతున్న మత్తు పదార్థాలను వాటి వినియోగాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు.

## ఈకేవైసి నమోదు కోసం.. గేట్లను ఎక్కిన మహిళలు



16లో..

- గ్యాస్ ఏజెన్సీ ఆవరణంలో మహిళా జన సందోహం
- సబ్సిడీ గ్యాస్ వస్తుందో రాదో అని మహిళల ఆందోళన
- నమోదు ప్రక్రియ గడువు పెంచాలని వివిధ సంఘాల నాయకుల డిమాండ్

నల్లబెల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్త: భారత పెట్రోలియం కార్పొరేషన్ ఇటీవల వంట గ్యాస్‌కు సంబంధించి ఖాతాదారులు తమ ఆధార్‌కార్డుకు ఈకేవైసి అనుసంధానం చేసుకోవాలని ఈ నెల 31వ తేది వరకు అని గడువు విధించడంతో గత మూడు రోజులుగా నల్లబెల్లి మండల కేంద్రం నుండి ఆయా గ్రామాలు, మండలాలకు సంబంధించిన మహిళలు వందల సంఖ్యలో ఏజెన్సీ కార్యాలయాల వద్దకు చేరుకొని జన సందోహంగా మారడం జరిగింది.

# సీతక్క అనే నేను... త్రికరణ శుద్ధితో...





(మొదటి పేజీ తరువాయి..)

కాంగ్రేస్ పార్టీకి చెందిన దనసరి అనసూయ (సీతక్క) ములుగు జిల్లా జగ్గన్నపేట గ్రామానికి చెందిన దనసరి సమ్మయ్య-సమ్మక్క దంపతులకు 9 జూలై, 1971 లో జన్మించింది. ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఉంటూ స్థానిక బాలికల పాఠశాలలో చదువుకుంది. 1988 సంవత్సరంలో 10 వ తరగతి చదువుకుంటున్న సందర్భంలో పూలన్ దేవి రచనల నుండి ప్రేరణ పొందింది. ఆర్థిక దోపిడి, కులవాద వివక్షతో కోపంగా ఉన్న ఆమె మొదట విప్లవోద్యమం వైపు అడుగులు వేసి



నక్సల్స్ సిద్దాంతాలపట్ల ఆకర్షితురాలై జనశక్తి సిపిఐ (ఎంఎల్) నక్సల్ గ్రుపులో చేరింది. అదే పార్టీలో ఉన్నత స్థాయిలో ఉన్న కొత్తగూడ మండలానికి చెందిన తన మేన బావ కుంజ శ్రీరాము ను జనశక్తి పార్టీలో ఉన్నప్పుడే వివాహం చేసుకోగా వారికి ఒక కుమారుడు సూర్య జన్మించారు. సూర్య ఎదిగి ప్రయోజకుడైన తరువాత హన్మకొండలోని విష్ణుప్రియ గార్డెన్‌లో వివాహం జరుగగా, ఈ వివాహ మహోత్సవానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరయ్యాడు. దనసరి అనసూయ సీతక్కఉద్యమ సమయంలో భూస్వామ్య వ్యతిరేక పోరాటం చేసి, నిరుపేదలకు, ఆదివాసీ గిరిజన పక్షాన తుపాకి పట్టి, ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి పోరాటం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఆదివాసీ ఏజెన్సీ ప్రాంతాల్లో అజ్ఞాత నక్సలైట్‌గా జనశక్తి పార్టీ కార్యకలాపాలు నిర్వహించారు. మామూలు దళ సభ్యురాలుగా పార్టీలోకి వెళ్లిన ఆమె జనశక్తి సాయుధ పోరాటంలో ఒక మహిళా నక్సలైట్‌గా, దళ నాయకురాలుగా ఎదిగింది.

### అజ్ఞాతం వీడి జనజీవనంలోకి...

జనశక్తి పార్టీలో చురుకైన నక్సలైట్ నాయకురాలుగా ఎదిగిన సీతక్క ఏ కారణం చేతనో కాని 1997 లో అజ్ఞాత జీవితాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలిసింది. పార్టీ నుండి బయటికి వచ్చాక అంతటితో ఆగక ఉన్నత చదువులకు శ్రీకారం చుట్టి మొదట న్యాయవాద విద్యను అభ్యసించి లా పట్టా పొంది, న్యాయవాద వృత్తిని చేపట్టి పేద ప్రజల పక్షాన న్యాయం కోసం ఆర్గ్యుమెంట్ చేసి ఎంతో మందికి న్యాయం జరిగేలా కృషిచేసింది. న్యాయవాద విద్యలో పట్టా పొందిన సీతక్క 2022 లో ఆదివాసీ గిరిజన తెగ అయిన గొత్తికొయ వెనుకబాటుపై ఉస్మానియా యూనివర్సిటీ లో రీసెర్చ్ చేసి పీహెచ్‌డీ సాధించి డాక్టరేట్ పొంది డా. సీతక్క అయింది. నిత్యం ఎన్నో పుస్తకాలు చదివి, ఎనలేని విజ్ఞాన సంపదను పెంచుకున్న ఆమె రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలపై రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో అవగాహన పెంపొందించుకుంది. ప్రతి పక్షా ఎమ్మెల్యేగా ఉంటూ ములుగు నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ధర్నా, రాస్తా రోకోలు చేస్తూ ప్రజల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసి, సమస్యల పరిష్కారంలో సఫలీకృతురాలైంది.

### రాజకీయ ప్రస్థానంలో అడుగుపెట్టిన తీరు...

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సీతక్కను తెలుగు దేశం పార్టీలోకి ఆహ్వానించగా 2004 లో ములుగు నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా, కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి పోదెం వీరయ్యపై పోటీ చేసి ఓటమి పాలైంది. 2009 ఎన్నికల్లో మహాకూటమి అభ్యర్థిగా టిడిపి తరపున పోటీ చేసిన సీతక్క పొదెం వీరయ్య పై గెలిచి తొలిసారి అసెంబ్లీలో అడుగు పెట్టింది. తన ఐదేళ్ల ఎమ్మెల్యే పదవి కాలంలో ప్రతిపక్షా హోదాలో ఉండి, ములుగు ప్రాంతంలోని ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేసి ఈ ప్రాంతంలోని ఆదివాసీ గిరినులతో పాటు అన్ని వర్గాల ప్రజల్లో గుర్తింపు పొందింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడటం, 2014 లో జరిగిన ఎన్నికల్లో ములుగు అసెంబ్లీ స్థానానికి కాంగ్రేస్ పార్టీ తరపున పోటీ చేసి బిఆర్ఎస్ అభ్యర్థి అజ్మీర చందూలాల్ చేతిలో ఓటమి పాలైంది. ఆ తరువాత సీతక్కకు అత్యంత సన్నిహితుడిగా ఉన్న సోదర సమానుడైన రేవంత్ రెడ్డి తో కలిసి కాంగ్రేస్ పార్టీలో చేరి, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి అజ్మీర చందూలాల్‌పై పోటీచేసి 22,671 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2022 డిసెంబర్ 10న టీపీసీసీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలుగా నియమితురాలైన అనంతరం తిరిగి కాంగ్రేస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఇక అప్పటి నుండి ఇటూ తన నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూనే అటూ రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి రాజకీయాల్లో చురుకుగా పాల్గొంది. కాంగ్రేస్ పార్టీ అగ్రనేత రాహల్ గాంధీ చేపట్టిన జోడో యాత్రలో సైతం ఆమె పాల్గొంది. అలాగే తెలంగాణ రాష్ట్రంలో టీపీసీసీ ప్రసిడెంట్ రేవంత్ రెడ్డి చేపట్టిన పాదయాత్రలో పాల్గొన్నారు.

### కోవిడ్ సమయంలో అలుపెరగని ప్రజాసేవ...





కోవిడ్ సమయంలో ఎమ్మెల్యే సీతక్క ములుగు ప్రాంతంలోని ఏజెన్సీ మారు మూల ప్రాంతాలకు వెళ్లి నిత్యావసర వస్తువులు ఉచితంగా అందించారు. తలపై సరుకుల బస్తాలతో కాలినడకన కొండలు ఎక్కి దిగుతూ, వాగులు వంకలు దాటుతూ గిరిజన గ్రామాలకు వెళ్లి పేద ప్రజలకు సరుకులు, దస్తులు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఫస్ట్ వేవ్ సమయంలో, సెకండ్ వేవ్ సమయంలో సీతక్క నిత్యావసర వస్తువులను సమకూర్చుకొని ప్రాణాలకు తెగించి గిరిజన గూడాలకు వెళ్లి ప్రజలకు అందించి ఆదుకున్నారు.

### సీతక్క భారీ మెజార్టీతో గెలుపు...

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిపై కాంగ్రేస్ పార్టీ నుండి సీతక్క పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుపొంది, బిఆర్ఎస్ పార్టీ నాయకులను ఖంగు తినిపించింది. గతంలో అజ్మీర చందూలాల్ పై సీతక్క 22 వేల మెజార్టీతో గెలుపొందగా, ఈ సారి జరిగిన ఎన్నికల్లో నాగజ్యోతిపై ఊహించని రీతిలో 33,700 మెజార్టీ సాధించారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రావడంతో సీతక్కకు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పదవి దక్కింది. ఆమె ఎమ్మెల్యేగా గెలుపొందడం, రాష్ట్రంలో కా ంగ్రేస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం, సీతక్కకు మంత్రి పదవి రావడంతో ములుగు నియోజకవర్గానికి చెందిన కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు, సీతక్క అభిమానులు, ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు ఆనందం చేస్తున్నారు.



# జడ్పీచైర్మన్‌కు ఘన నివాళులు..



**చిల్పూర్, డిసెంబరు 7 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలం కొండాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా పార్టీ అధ్యక్షులు పాగాల సంపత్‌రెడ్డి మృతిచెందిన సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంపత్, అభిమానులు, కొండాపూర్ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ అనంతరం మున్సిపల్ అధికారులతో సమావేశం



**కొత్తగూడెం, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:**

ఎన్నికల కోడ్ ముగిసిన అ నంతరం ము న్సిపల్ అధి.కారులతో ము న్సిపల్ చైం ్పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ కమి షనర్ రఘులు సమావేశం ని ర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో ఎటువంటి అవాంతరాలు తలెత్తకుండా అధికారులతో సమన్వయం చేసుకుంటూ సజావుగా నిర్వహించినందుకు మున్సిపల్ కమీషనర్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజా ఆశీర్వాదంతో గెలుపొందిన నూతన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు శుభాకాంక్షలు తెలిపారు. వారి సలహాలు, సూచనలు తీసుకుంటూ కొత్తగూడెం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిరంతరాయంగా కృషి చేస్తామని అన్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న తుఫాన్ కారణంగా అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో డిపూనయటీ ఇంజనీర్ రవి, సిబ్బంది పాల్గొన్నారు.

# కోలిండియా పోటీల్లో సింగరేణికి 20 పతకాలు

**కొత్తగూడెం, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:**

కోలిండియా ఇంటర్ కంపెనీ పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్, బాడీ బిల్డింగ్ టోర్నమెంట్లు ఈ నెల 4,5,6 తేదీల్లో నాగ్‌పూర్‌లోని వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్స్‌లో నిర్వహించారు. ఇందులో భాగంగా సింగరేణి క్రీడాకారులు పురుషులు పవర్ లిఫ్టింగ్‌లో 8 మంది, మహిళా పవర్ లిఫ్టింగ్‌లో 6 మంది, వెయిట్ లిఫ్టింగ్‌లో 10 మంది, బాడీబిల్డింగ్‌లో 9 మంది పాల్గొని 20 పతకాలు సాధించారు. ఇందులో 5 బంగారు పతకాలు, 8 వెండి పతకాలు, 7 కాంస్య పతకాలు , సీఐఎల్ రన్నరప్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీని డబ్ల్యూపీఎస్ సీఎండీ మనోజ్‌కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూపీఎస్ డైరెక్టర్ ద్వివేది, డైరెక్టర్ ఏకే సింగ్, ఇతర అధికారులు, సింగరేణి నుంచి డీవైపీఎం సుశీల్‌కుమార్, సీనియర్ పీవో సాయిస్వరూప్, పి.శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



# విజ్ఞాన్‌స్కూల్ వ్యవస్థాపకులు మృతి

నర్సింహులపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త
మండల కేంద్రంలోని విజ్ఞాన్ హైస్కూల్ వ్యవస్థాపకులు నోముల నాగేశ్వర్‌రావు బుధవారం మృతిచెందారు. ఇనుగుర్తి మండల కేంద్రంలో పాఠశాలను స్థాపించి చాలమంది విద్యార్థులకు విద్యను అందించిన గురువును కోల్పోవడంతో పలువురు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కాగ గురువారం ఆత్మకు శాంతి కలుగాలని కోరుతూ పాఠశాల్లో విద్యార్థులతో కలిసి మౌనం పాటించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రమోహన్, మురళి మోహన్, అర్చన, నీరజ, అనిత తదతరులు పాల్గొన్నారు.



# విద్యుత్‌షాక్‌తో పాడిగేదె మృతి



నర్సింహులపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త
విద్యుత్‌షాక్‌తో పాడిగేదె మృతిచెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే...నర్సింగపురం బంజరకు చెందిన భయ్యు చిన్నవెంకన్న పాడిగేదె విద్యుత్‌షాక్‌తో మృతి చెందటంతో రూ.50వేల నష్టం వాటిల్లినట్లు రైతు వాపోయ్యారు. కాగ మండల పశువైద్యాధికారి సౌమ్య పరిశీలించిన రైతుకు న్యాయం జరిగేలా కృషిచేస్తామన్నారు.

# వివాహాలకు తోటి స్నేహితుల సహాయం

ఖానాపురం, డిసెంబర్ 7, ప్రభాతవార్త
ఖానాపురం మండల కేంద్రానికి చెందిన కందికొండ సంపత్, కొత్తూరు గ్రామానికి చెందిన మద్దూరి రాజన్నల కుమార్తెల వివాహాలకు 1996-97 బ్యాచ్‌కి చెందిన మిత్రులు అందించిన 50032 రూపాయల నగదును చెరో 25016 విడివిడిగా అందించారు. ఈ కార్యక్రమంలో మిత్రబృందం వీరమనేని సాగర్‌రావు, మల్లోజు సత్యనారాయణ, ఎండి. అక్బర్, ఎండి. అజహార్, ఎండి. హైమద్‌పాషా, ఇండి ఇస్మాయిల్, ఎస్కే మైనోద్దీన్, నారగోని రమేష్, ముధురు సదానందం, కందుకూరి రాజు, గోక సుధాకర్, జాటోతు వసూరం తదితరులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ



చెన్నారావుపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త
మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామంలో మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు గురువారం పరామర్శించారు. గ్రామానికి చెందిన కర్రె దూడెలు అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గోపాల్‌నాయక్ గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు కనుకమల్లు, తొగరు చెన్నారెడ్డి, చిప్ప ఈశ్వర్, బిక్షపతి, రమేష్, భద్రు నాయక్, ఐలుమల్లు, చక్రపాణి, ముత్తయ్య, వెంకటేశ్వర్లు, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### కారు డీకొని వ్యక్తికి తీవ్రగాయాలు



ఖానాపురం, డిసెంబర్ 7, ప్రభాతవార్త
ప్రమాదవశాత్తు కారు డీకొని వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రంలోని బతుకమ్మ ప్రాంతం వద్ద గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ నుండి నర్సంపేట వైపుకు వెళుతున్న కారు మండల కేంద్రానికి చెందిన వీరస్వామి పొలంలో పనులు ముగించుకొని ఇంటికి వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కారు డీకొనడంతో వీరస్వామికి గాయాలు కాగా వెంటనే అతన్ని నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరళించారు.

### కట్టయ్యపల్లిలో కాంగ్రెస్ నాయకుల స్వీట్లు పంపిణి



చెన్నారావుపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త
మండలంలోని కట్టయ్యపల్లిలో కాంగ్రెస్ నాయకులు గురువారం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో నర్సం పేట ఎమ్మెల్యేగా దొంతి మాధవ రెడ్డి విజయం సాధించడంతో పాటు ముఖ్య మంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడాన్ని పురస్కరించుకొని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వేడుకలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కట్టయ్యపల్లి ఎప్పుడైనా కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఇదే స్పూర్తితో వచ్చే ఏ ఎన్నికల్లో అయినా కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాటి రాంబాబు, లక్కిడి కోమల్‌రెడ్డి, కక్కెర్ల మధు, తూటి చిన్న శ్రీను, గుములాపురం ప్రకాష్, శివరాత్రి ఐలయ్య, బొంత సురేష్, స్వామి, రమేష్, గంట వీరన్న, బొంత కుమార్, లక్క ఇంద్రయ్య, దుడ్డె శోభన్, రాజమణి, పద్మ, రజిత, నీరజ, తదితులు పాల్గొన్నారు.

### అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

దుగ్గొండి, డిసెంబర్ 7, ప్రభాతవార్త
మిచాంగ్ తుఫాన్ వల్ల పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక సర్పంచ్ మోడెం విద్యాసాగర్ అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో గురువారం పంటలను చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజుల నుండి కురుస్తున్న మిచాంగ్ తుఫాన్‌కు మిర్చి, వరిపంటలు పూర్తిగా నేలమట్టమయ్యాయన్నారు. చేతికందే పంటలు నేలవాలడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. వ్యవసాయ అధికారులు స్పందించి నస్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం రైతులకు అందేలా చేయాలన్నారు. రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు రొట్ట రాజేందర్, మేక రాజు, సంపత్, బీరం రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సీఎంగా రేవంత్ ప్రమాణ స్వీకారం..

-మండలంలో

## కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



గణపురం, డిసెంబర్ 7, ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా గణపురం టౌన్‌లో భారీ ర్యాలీ నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున టపాసులు పేల్చి నూతన సిఎం రేవంత్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు బల్లూరి సరస్వతి, ఎంపిటీసీ సాగర్, మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఎల్ల స్వామి, వాణిజ్య సెల్ అధ్యక్షుడు ఒరుగంటి కృష్ణ, యూత్ అధ్యక్షుడు దూడపాక పున్నం, సీనీయర్ నాయకులు దూడపాక దుర్గయ్య, లక్ష్మారెడ్డి, నరసింహస్వామి, భూపాలపల్లి ఎలక్షణ్ అబ్జర్వర్ బోనాల రాజమౌళి, బుజ్జ గంగాధర్ రావు, పురుష రవి, దిండి ప్రకాష్, ల్యాదళ్ల సమ్మయ్య, మామిండ్ల మల్లికార్జున్, ఆలూరి మొయిలయ్య, బూర రాజగోపాల్, వార్డు మెంబర్ గంధం సుధాకర్, ఛత్రపతి శివాజీ, యూత్ బోల శ్రీకాంత్, వెంకటేష్, శంకర్, రక్షిత్, నేరేళ్ల రాజు, ఉదయాకర్, కొమరుమల్లు, రవి, యూత్ నాయకులు వరుణ్, దావీదు, సారయ్య, ప్రభు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కౌటల జాతరను విజయవంతం చేయండి



-జిల్లా అధ్యక్షులు గైని రమేష్ కుమార్

మల్హర్‌రావు, డిసెంబర్ 7, ప్రభాతవార్త
ఈనెల 10న జరుగనున్న కౌటల జాతరను విజయవంతం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేదరి సంఘం అధ్యక్షులు గైని రమేష్ కుమార్ పిలుపునిచ్చారు. జిల్లా పరిధిలోని మల్హర్‌రావు మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామంలో గురువారం జిల్లా ప్రచార కార్యదర్శి రేపాల శంకరయ్య, మండల ప్రధాన కార్యదర్శి రేపాల రాజశేఖర్‌ల ఆధ్వర్యంలో కౌటల జాతరకు సంబంధించిన గోడ ప్రతులను వారు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. స్వయంభూ శ్రీ కేతేశ్వర స్వామి-కంకలమ్మ దేవిల జాతర మహోత్సవ కార్యక్రమంను తెలంగాణ రాష్ట్రంలోని కొమురంభీం ఆసీఫాబాద్ జిల్లాలోని కౌటాల మండలంలోని కంకలమ్మ గుట్ట వద్ద జాతర కార్యక్రమాన్ని ఈనెల 10న ఆదివారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున ఇట్టి జాతరకు ప్రతి ఒక్కరూ హాజరై స్వామి, అమ్మవార్లకు కృపకు హాజరై ఆశీన్వచనం పొంది, తీర్థప్రసాదాలను స్వీకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేదరి సంఘం అధ్యక్షులు గైని రమేష్ కుమార్, జిల్లా ప్రచార కార్యదర్శి రేపాల శంకరయ్య, మండల ప్రధాన కార్యదర్శి రేపాల రాజశేఖర్, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలువేరు శ్రీధర్, పాడి రాజేందర్, పెద్దపల్లి జిల్లా మంథని మండల అధ్యక్షులు రెడ్డి రాజయ్య, కాటారం మండల కోశాధికారి రేపాల రాజేశ్వర్, చిలువేరు రాజస్వామి, రేపాల బానయ్య, రేపాల సారయ్య, రేపాల అశోక్, రేపాల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాటారం కేజీబివిలో ప్యానెల్ ఇన్స్‌పెక్షన్



కాటారం, డిసెంబర్ 7, ప్రభాతవార్త
కాటారం మండలకేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకల పాఠశాల, కళశాలలో ప్యానెల్ ఇన్స్‌పెక్షన్‌ను నిర్వహించారు, ఈకార్యక్రమంలో భాగంగా ప్యానెల్ టీం లీడర్ ఉమారాణి(కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్) ఆధ్వర్యంలో 17మది టీం సభ్యులు ఇన్స్‌పెక్షన్ చేశారు. తరగతి గదుల పరిశీలన, ఆహర పదార్థాలు, మెనూ పరిశీలించారు. అన్ని రిజిష్టర్స్‌ను పరిశీలించారు. సంతృప్తిని వ్యక్తపరిచారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చల్ల సునీత, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఉమారాణి, కాటారం హైస్కూల్ బృందం, గంగారం మోడల్ స్కూల్ బృందం, మల్హర్ కేజీబివి ప్రిన్సిపాల్ వెన్నెల, అకౌంటెంట్ సుమ, కేజీబివి సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల సంబరాలు



మొగుళ్లపల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్త
కొండ సరుఖ మంత్రి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మండలకేంద్రంలో కొండ యువసేన నాయకులు, బీసీ సంక్షేమ సంఘం, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం సంబరాలు చేసుకున్నారు. స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వేముల మహేందర్ గౌడ్, కొండా యువసేన నాయకులు వేముల కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్సాని రాజేశ్వర రావు, తిప్పారపు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

చిట్యాల, డిసెంబర్ 7, ప్రభాతవార్త
కడుపునొప్పి భరించలేక మానసిక వేదనకు గురై క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన దామరశెట్టి నరేష్(23)చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు, మండలంలోని అందుకుతండా గ్రామానికి చెందిన నరేష్ గత కొంతకాలంగా కడుపునొప్పి తీవ్రకావడంతో ఈనెల 3న క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు చెప్పారు. చికిత్స నిమిత్తం హన్మకొండలోని ఓప్రయివేట్ ఆసుపత్రకి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మృతుడి తండ్రి మహేందర్ ఇచ్చిన ఫిర్యాదు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.

## బాధితుడిని పరామర్శించిన జడ్పీటీసీ సాగర్



చిట్యాల, డిసెంబర్ 7, ప్రభాతవార్త
మండలంలోని నైన్‌పాక గ్రామానికి చెందిన పెండేల సమ్మయ్య అనారోగ్యంతో బాధపడుతూ హన్మకొండలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న జడ్పీటీసీ గొర్రె సాగర్ బాధితున్ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## సింగరేణి ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తాం

భూపాలపల్లి, డిసెంబర్07, ప్రభాతవార్త
డిసెంబర్ 27న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టియుసి) ఒంటరిగా గడియారం గుర్తుపై ఒంటరిగా పోటీ చేస్తుందని ఆ యూనియన్ కేంద్ర కమిటీ వైస్ ప్రసిడెంట్ పసునూటి రాజేందర్, భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య ప్రకటించారు. గురువారం భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని వద్ద గల దుర్గామాత ఆలయంలో నాయకులు, కార్యకర్తలు పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తుందని ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సంజీవరెడ్డి, సెక్రటరీ జనరల్ బి జనక్‌ప్రసాద్‌లు రసూల్‌పల్లిలో జరిగిన కోర్ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకోవటం జరిగిందని అన్నారు. గతంలో జరిగిన ఎన్నికల్లో ఏఐటియుసితో పొత్తు పెట్టుకుంటే పొత్తుల ధర్మంను విస్మరించిందని, అలాగే టీఎన్‌టియుసితో ఏఐటియుసి 1998లో పొత్తుపెట్టుకొని మొండీ చేయి చూపించిందని, నిన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీకి సీపీఐ మద్దతు ఇచ్చి ఒక సీటు గెలిచి, సింగరేణి ఎన్నికల్లో ఏఐటియుసికి మద్దతు ఇవ్వాలని కోరుతున్నారని, ఎట్టి పరిస్థితులలో ఏఐటియుసితో కలసి సింగరేణి ఎన్నికల్లో కలసి పోటీ చేయమని పేర్కొన్నారు. ఐఎన్‌టియుసి మద్దతు ఇస్తున్నట్లు అబద్దపు ప్రచారం చేస్తున్నారని, అటువంటి ప్రచారంను నమ్మరాదని నాయకులు, కార్యకర్తలను వారు కోరారు. ఈనెల 27న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆద్వర్యంలో ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ నేతృత్వంలో ఒంటరిగా పోటీ చేసి సింగరేణిలో జండా ఎగురవేస్తామని, గడియారం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్మికులను ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆడేం రఘుపతిరెడ్డి, రాజేష్ ఠాకూర్, పీర్ల శ్రీనివాస్, నవీన్‌కుమార్, బొడ్డు అశోక్, బి మదుకర్‌రెడ్డి, ఎస్‌కే హుస్సేన్, పి రవికిరణ్, చంద్రశేఖర్, గట్టు రాజు, రాజేష్, సమ్మయ్య, రాంబాబు, నాగరాజు, సుధాకర్, కోమురయ్య, మల్లయ్య, సంతోష్, మిర్యాల శ్రీనివాస్, రావుల శ్రీకాంత్, బడుగు తిరుపతి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## హంటర్ రోడ్‌లో పెట్రోల్ సీసాలతో మహిళల హల్‌చల్

ప్రభాతవార్త- సుబేదారి:
హనుమకొండ హంటర్‌రోడ్డులోని జేఎస్ఎస్ స్కూల్ పక్కన ఉన్న ఖాళీ ప్రాంతంలో వారం రోజుల క్రింద మూడు గుడిసెలు వెలిసాయి. ఇది గమనించిన టౌన్ ప్లానింగ్ ఆఫీసర్స్ మరియు సిబ్బంది అక్కడిక చేరుకొని ఆ గుడిసెలను తొలగించారు. ఈ క్రమంలో ఆ గుడిసెలు వేసిన కుటుంబంలోని మహిళలు పెట్రోల్ సీసాలతో చేరుకొని సిబ్బందిని అడ్డుకున్నారు. అక్కడికి చేరుకున్న పోలీసులు వారిని వారించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## కొమ్ములు విరిగిన రేగూరి..!

### -సెకండ్ ఎమ్మెల్యే హోదా ఏమాయే ?

పరకాల-ప్రభాతవార్త:
పరకాల పురపాలక సంఘం వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి సెకండ్ ఎమ్మెల్యే హోదాలో ఊరేగడం పట్ల స్థానికులు నిరసన వ్యక్తం చేశారు. తన కౌన్సిలర్ పరిధిలోని ప్రజలకు ఇప్పటివరకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందకుండా వ్యవహరించడనే ఆరోపణలు కోకోల్లలు, వైస్ చైర్మన్ హోదా కలిగిన అతనికి ఇతర కౌన్సిలర్ల పరిధిలోని ప్రజలు తమ సమస్యలను వివరించినా, తీవ్రతను తెలిపినా అది



పరిష్కారం కానీ సమస్య అని ఈజీగా దాటా వేయడం అతని రీతి అని పులువురు విమర్శి స్తున్నారు. అధికారం తమదే నన్న ధీమాతో ప్రస్తుత ఎన్నికల ప్రచార సమయంలో పాల్గొన్న వారికి నజరానా ఇవ్వకుండా వాడుకున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. ఆయన కౌన్సిలర్ వార్డు పరిధిలో ఉన్న దళితులకు దళిత బంధు ఎంపీకలో అన్యాయం చేశాడనే అపవాదు కూడా మూటగట్టుకున్నాడనే విమర్శలు వ్యక్తమవుతు న్నాయి. ప్రస్తుత పురపాలకంలో సమస్యాత్మక ప్రాంతాలలో పాలకులు తట్టెడు మట్టి పోసి అభివృద్ధి చేసింది లేదని, పైగా ప్రతి కౌన్సిలర్‌కు ఎమ్మెల్యే 30 ట్రాక్టర్ల దామెర చెరువు మొరం కేటాయించగా ఆయా కౌన్సిలర్‌ల పరిధిలోని ప్రాంతాలలో పోయించకుండా అమ్ముకు న్నారని, అందులో ప్రదాన పాత్ర వైస్ చైర్మన్‌దేనని ఆరోపణలు పరకాల పురపాలక పరిధిలో వినిపిస్తున్నాయి. బీసీ బంధు, మైనార్టీ బంధులలోనూ అన్యాయం చేశాడనే ఆరోపణలు ఆయన మీద అనేకంగా వస్తున్నాయి.

## సీఎం రేవంత్ క్యాబినెట్ టీమ్‌లో ఓరుగల్లు మహిళా ఫైర్‌బ్రాండ్స్

### - ఎమ్మెల్యే సురేఖ, సీతక్క

### - ముందే చెప్పిన వార్త

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:
ఓరుగల్లు మహిళా లోకానికే ఆదర్శంగా రాజకీయాల్లో దూసుకెళ్తున్న తెగువ, తెగింపు, పట్టుదల ఉన్న మహిళా ఫైర్‌బ్రాండ్స్‌గా పేరున్న శ్రీమతి కొండా సురేఖ ములుగు ఎమ్మెల్యే సీతక్కకు గురువారం జరిగిన మంత్రి వర్గ విస్తరణలో చోటుదక్కింది. కాగా ఓరుగల్లు మహిళా ఫైర్‌బ్రాండ్‌కు రేవంత్ క్యాబినేట్‌లో చోటుదక్కుతుందని వార్త దినపత్రిక ముందే చెప్పింది. రెండు రోజుల క్రితం క్యాబినెట్‌లో ఓరుగల్లు మహిళా ఫైర్‌బ్రాండ్ అనే శీర్షికతో వార్త



దినపత్రిక కథనాన్ని వెలుబుచ్చిన విషయం విధీతమే. కాగా రేవంత్ విధేయురాలుగా అదిష్టానానికి నమ్మిన బంటుగా కాంగ్రెస్ పార్టీలో పేరున్న సురేఖ, సీతక్కలకు కాంగ్రెస్ అదిష్టానం రాష్ట్ర క్యాబినేట్‌లో మొదటి దఫాలోనే అవకాశం



ఇస్తుందని భావించినప్పటికి రెండు రోజులుగా ఉత్కంఠత నెలకొంది. కాని అనుకున్నట్లుగానే అదిష్టానం కాంగ్రెస్ అదిష్టానం ఇద్దరి పేర్లు ఖరారు చేయడం సీఎం రేవంత్ క్యాబినేట్‌లో ఓరుగల్లు నుండి ఇరువురి ఫైర్‌బ్రాండ్స్‌కు చోటుదక్కడం విశేషం.

## నాటి తప్పులకు.. నేటి ఫలితం

### -ఎవరిని గాంచని ఏకపక్ష దోరణికి కాటు!

### -పరకాల బిఆర్ఎస్‌కు చేటు

పరకాల-ప్రభాతవార్త
ఎవరు చేసిన తప్పులకు వారు శిక్ష అనుభవించక తప్పదయ్యా అన్న తరహాలో నాడు స్వయంకృత అపరాధంగా చేసిన తప్పులను నేటి ఎన్నికల్లో ఫలితం తేట తెల్లం చేసింది. చివరికి చేతులు కాలాక ఆకులు పట్టుకునే ఛాన్స్ కూడా లేకుండా పరకాల సెగ్మెంట్ ఫలితాన్ని అందించింది. మీసాలు మేలోసినోళ్లు పక్క నియోజకవర్గానికి వలస పోయారని తొడలు కొట్టి, గుండాయిజం చేసిన వాళ్లకు పరకాల సెగ్మెంట్‌లో ఆర్హతలేదని ఆవాకులు, చెవాకులు పలికిన నేత ఉనికిని సైతం నిలుపుకోవడం పలువురు అనేక రకాలుగా విమర్శల వర్షం గుప్పిస్తున్నారు. పార్టీలో క్యాడర్‌ను, కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత ఇవ్వకుండా ఏకపక్షంగా వ్యవహరించడం అది కూడా ఆ నేతకు కాటు వేసిందని ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా బిఆర్ఎస్ నుండి బిజెపిలోకి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే కూడా అధికారంలో ఉన్న ఎమ్మెల్యేను ఓడించడమే ధ్యేయంగా పని చేసి, లక్ష్యాన్ని చేదించడంలో సఫలికృతం కావడం గమనార్హం. ప్రధానంగా బిజెపి అభ్యర్థి బిఆర్ఎస్ ఓట్లను క్రాస్ చేయడంలో విజయం సాదించారు. ఇది అంతర్గతంగా బిజెపి నైతిక విజయంగా చెప్పుకుంటున్నారు. ఇదిలా ఉండగా సంక్షేమ పథకాల పంపిణీ లోనూ అన్యాయం చేశారని, కార్యకర్తలకు, పార్టీనే నమ్ముకొని వెన్నంటి ఉన్న వారిని బేఖాతర్ చేశారని పలువురు నిరాశ స్పృహలతో బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఓటు వేశారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేయడం గమనార్హం.


## మృతురాలి కుటుంబ సభ్యులకు పరామర్శ

పెద్దవంగర, డిసెంబర్ 7, ప్రభాతవార్త
మండలంలోని పోచారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మద్దెల సోమలక్ష్మి మరణించగా ఆమె కుమారులు మద్దెల సోమయ్య, వెంకన్న, శ్రీనివాస్, ఐలయ్యలను వద్దెకొత్తపల్లి సర్పంచ్, మాజీ జెడ్పిఫ్లోర్‌లీడర్ నెమరుగొమ్ముల ప్రవీణ్‌రావు వారిని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మాజీ ఎంపిపి బానోత్ వెంకన్న, వార్డు సభ్యులు చిలుసాని మల్లేష్, నాయకులు మద్దెల యాకన్న, వెంకన్న, అంజయ్య, ఎల్లయ్య, రమేష్, అనిల్ తదితరులు ఉన్నారు.



## నూతన ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నర్సింహులపేట, డిసెంబర్ 7,
ప్రభాతవార్త
డోర్నకల్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందిన డాక్టర్ రామచంద్రునాయక్‌ను గురువారం వందుతపల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి రేవంతిరెడ్డి ప్రమాణస్వీకరణలో బాగంగా హైద్రబాద్ తరలివెళ్ళిన క్రమంలో ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్చాన్ని అందచేసి శుభాకాంక్షలు తెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ యాకయ్య, గ్రామపార్టీ అధ్యక్షులు కమటం వెంకన్న, వర్కింగ్ అధ్యక్షులు అలువాల మదుసూదన్, వీరన్న, పాండవుల రాములు తదితరులు పాల్గొన్నారు.



## హన్మకొండ వార్త

## కుంకుమేశ్వర ఆలయంలో అన్నదానం



పరకాల, డిసెంబర్ 7, ప్రభాతవార్త
పరకాల పట్టణంలోని భవాని కుంకుమేశ్వరస్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు ప్రారంభించారు. గురువారం మున్సిపల్ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ గంటి వెంకట్‌రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా నెల రోజుల పాటు పేదవారికి ప్రతి నిత్యం ఈ అన్నదానం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని దానాల కంటే అన్నదానం మిన్న అని అనం పరబ్రహ్మ స్వరూపం అన్నారు. పరమేశ్వరుని ఆశీస్సులతో మెరుగైన సేవా కార్యక్రమాలో ఎన్నో నిర్వహించామని పేదవారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు. భక్తుల సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కోమాల్లపల్లి నాగభూషణశర్మ భక్తులు పాల్గొన్నారు.

## రంగు మార్చేసి.. ముస్తాబు చేసి!

పరకాల- ప్రభాతవార్త
పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం రంగు మార్చేస్తున్నారు. పరకాల సిగ్మెంట్ కార్యాలయానికి ఆ పార్టీకి చెందిన మండల అద్యక్షుడు కట్కూరి దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో



పనులు చేపట్టారు. సర్వాంగ సుందరంగా జన కార్యాలయం రూపకల్పనకు ఎంపిపి స్వర్ణలతతో కలిసి సుమారు 50మందితో క్యాంపు కార్యాలయాన్ని ముస్తాబు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బి అధికారులు సిబ్బంది రాయపర్తి ఎంపిటిసి మల్లారెడ్డి, డీసీసీ చేనేత సెల్ అధ్యక్షులు దాసరి బిక్షపతి, మాజీ సర్పంచ్‌లు అల్లం రఘునారాయణ, మాజీ సర్పంచ్ ఇనగాల రమేష్, సీనియర్ నాయకులు లక్కం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మసీదు కమిటీ ఎన్నికల హంగామా!

### -రెండు దశాబ్ధాల ఎన్నికలు

పరకాల-ప్రభాతవార్త:
వివాదాస్పదంగా మారిన పరకాల మసీదు వక్ఫ్ మేనేజింగ్ కమిటీల ఎన్నికల హంగామా నెలకొంది. ఈ మేరకు నామినేషన్ల పర్వం బుధవారం నుంచి మొదలైంది. ప్రధానంగా ఈ ఎన్నికల్లో మూడు వర్గాలకు చెందిన వారు వేరు వేరుగా నామినేషన్లు సమర్పించినట్లు సమాచారం. హన్మకొండలోని వక్ఫ్ బోర్డు కార్యాలయంలో మూడు వర్గాలకు చెందిన నామినేషన్లు దాఖలు చేసినట్లు సమాచారం. ఈ మేరకు ఒక వర్గం తమ నామినేషన్‌లు సమర్పించినట్లు తెలిపారు. ఆ వర్గం నుంచి అధ్యక్ష పదవికి ఎండి గౌసొద్దిన్, ఉపాధ్యక్షుడిగా ఎండి తాజోద్దీన్, కార్యవర్గ సభ్యులుగా ఎండి యాకుబ్, యాకూబ్ పాష, ఫజల్ ఖాన్ బసీరుద్దీన్, ఆజారుద్దీన్, అహ్మద్ రజా, ఇమ్రాన్ నామినేషన్‌లు వేసినట్లు తెలిపారు. కాగా వీరికి నక్షత్రం గుర్తు కేటాయించారు. ఈ నెల 16న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరగనున్నాయని తెలిపారు.

# అకాల వర్షం వల్ల పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



నర్సంపేట, డిసెంబర్ 7,(ప్రభాతవార్త)
గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షంతో పంటలు నష్టపోయిన వరి, పత్తి, మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి జిల్లా సీనియర్ నాయకుడు కుంభం కోమల్ రెడ్డి డిమాండ్ చేశారు.గురువారం నర్సంపేటలోని మహేశ్వరంలో అకాల వర్షంతో తడిసిన పంటలను పరిశీలించి,రైతులకు మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పెట్టుబడులు పెట్టి,పండించిన పంటలు తీరా రైతుల చేతికి వచ్చే సమయానికి ఈ అకాల వర్షం వారి పాలిట శాపంగా మారి కురవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని యెడల రైతులకు మద్దతుగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# సీఎం ప్రమాణ స్వీకారానికి ఆహ్వానం అందుకున్న ఉద్యమకారుడు దండెం రతన్



నర్సంపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మూడవ ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి మరియు మంత్రుల ప్రమాణ స్వీకారానికి ప్రత్యేక ఆహ్వానితులుగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలను, తెలంగాణ ఉద్యమకారులను ఆహ్వానం లో భాగంగా నర్సంపేట నియోజకవర్గం లో నర్సంపేట పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు,నాడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం విద్యార్థి నాయకునిగా ఆత్మబలిదానం చేసుకొని బ్రతికి ఉన్న వీరుడు దండెం రతన్ కుమార్(స్వామాట్)కు నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచన మేరకు గాంధీభవన్ నుండి కాల్ చేయగా గాంధీ భవన్ చేరుకున్న ఉద్యమకారుడు దండెం రతన్ కుమార్‌కు ప్రమాణ స్వీకారానికి ఆహ్వాన పత్రిక అందించారు.ముఖ్యమంత్రి, మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న రతన్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వంలో అరుదైన గౌరవం కల్పించడం సంతోషంగా ఉందని,ఉద్యమంలో భవిష్యత్తును కోల్పోయిన ఉద్యమకారులను ఆదుకుంటారని భరోసాకు సూచప్రాయకమని,ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు మంత్రుల ప్రమాణ స్వీకారాన్ని ప్రత్యక్షంగా వీక్షించడం ఆనందానికి అవధులు లేకుండా ఉందని మీడియాకు తెలిపారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుంది



దుగ్గొండి, డిసెంబర్ 7, ప్రభాతవార్త
క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని, రెజ్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శానబోయిన రాజ్‌కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భద్రమ్మ అన్నారు. మండలంలోని మల్లంపల్లి ఉన్నత పాఠశాలలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి జూనియర్ కోకో శిక్షణ శిబిరం ముగింపు సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలతో శారీరక దారుఢ్యం పెంపొందుతుందన్నారు. క్రీడలతో స్నేహభావం పెరుగుతుందన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. ఆటలతో భవిష్యత్తులో మంచి మార్గాలను చూపిస్తాయన్నారు. ప్రతి విద్యార్థి అనుకున్న గమ్యం నెరవేరాలంటూ నిరంతరం శ్రమించాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఆటలు ఆడితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. కోకో ఆటల్లో మెలుకువలు నేర్చుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెజ్లింగ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి సుధాకర్, పాఠశాల చైర్మన్ ముప్పారపు జగదీశ్వర్, పీఈటీ వీరగోని స్వప్న, కోచ్ రాజేందర్, ఉపాధ్యాయులు మహేంద్రనాథ్, దేవేందర్, ప్రమోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో మండల పూజ మహోత్సవం



నర్సంపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త
నర్సంపేట శ్రీ శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప దేవాలయంలో ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో 23వ మండల పూజ మహోత్సవంలో 22వ అన్నదానం దాతలుగా దొడ్డ ఉపేందర్ అనసూర్య దంపతుల కుమారుడు వేణు స్వప్న దంపతుల కుమారుడు ఆర్యన్ జన్మదిన సందర్భంగా మధు చంద్ర ఉష, ఉమేష్ చంద్ర సౌజన్యలు చైర్మన్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి స్వామివారి నైవేద్యం తలపై స్వీకరించి పూజలో నిమజ్జులై శరణు ఘోష కీర్తనలతో మాలధార స్వాములకు భక్తులకు నైవేద్యం సమర్పించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ శుక్రవారం పల్లివేట దాత గోగుల రాణా ప్రతాపరెడ్డి కుటుంబ సపరివార్యంగా బంధుమిత్రులతో దేవాలయ ప్రధాన అర్చకులు బ్రహ్మ శ్రీ వెంకటేశ్ శర్మ పూజ కార్యనిర్వాహణలో స్వామివారిని తీసుకొని ఆలయం నుండి ఎంతో వైభవంగా అలంకారం రూపంలో నర్సంపేటను అలరిస్తూ నగర పురపాలక ఆవరణలో కమిషనర్ భద్రత ఏర్పాట్లతో అడవి బృందావనంలో పుంగవనం వేట సాగించి తిరిగి ఆలయంకు చేరుకుంటారు.ఈ కార్యక్రమంలో మాలధార స్వాములు భక్తులు బంధుమిత్రులతో కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, మాదారపు చంద్రశేఖర్ గుప్తా, శ్రీరం ఈశ్వరయ్య గుప్తా, చింతల కమలాకర్ రెడ్డి, శ్రీ రాముల శంకరయ్య, దొడ్డ వేణు గుప్తా, మల్యాల రాజు గుప్తా, దొడ్డ మనోహర్ గుప్తా, ఆకుల భరత్ తదితరులు పాల్గొన్నారు.

# రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా గందం నరేందర్



నర్సంపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త
నర్సంపేట డివిజన్ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా గందం నరేందర్ ఎన్నికయ్యారు. గురువారం అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించగా అధ్యక్ష పదవి బరిలో ఇరుకు కోటేశ్వర్‌రావు గందం నరేందర్‌లు పోటీపడగా ఇరుకు కోటేశ్వర్‌రావుకు 18 ఓట్లు రాగా గందం నరేందర్‌కు 48 ఓట్లు వచ్చాయి. 30 ఓట్ల మెజార్టీతో నరేందర్ విజయం సాధించారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా సింగిరికొండ మాధవశంకర్ గెలుపొందారు.

# నర్సంపేట వార్త

## సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



నర్సంపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త
తెలంగాణ ప్రజా ప్రభుత్వ నూతన ముఖ్యమంత్రిగా గురువారం అనుముల రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా ఆర్టీసి నర్సంపేట డిపో ప్రధాన ద్వారం ముందు ఉద్యోగులు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి, పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచి సంబురాలు చేసుకున్నారు. అనంతరం తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ (టిజేఎంయు) డిపో నాయకులు కందికొండ మోహన్, గొలనకొండ వేణు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని నూతన సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్‌రెడ్డి ఇక తెలంగాణలో ఇందిరమ్మ పాలన అందించబోతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బూర ప్రవీణ్‌కుమార్, ఎస్‌కే. అహ్మద్, రూపిక సుమన్, మురహరి ఉపేందర్, ముత్యాల భాస్కర్, బాబు, శ్రీను, నర్సయ్య, రాజాలు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## యుడైస్ ఫార్మెట్‌ను సకాలంలో పూర్తి చేయాలి



చెన్నారావుపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త
పాఠశాలల్లో యుడైస్ ఫార్మెట్ ను సకాలంలో పూర్తి చేయాలని ఎంఈవో రత్నమాల అన్నారు. స్థానిక ఎంఆర్‌సి కార్యాలయంలో గురువారం ప్రధానోపాధ్యాయులకు యుడైస్‌పై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల వివరాలు, మౌళిక సదుపాయాలు, టీచింగ్, నాన్‌టీచింగ్ వివరాలన్నింటిని యుడైస్ ఫార్మెట్‌లో పూర్తి చేయాలన్నారు. వాటిని ఆన్‌లైన్‌లో పొందుపరిచి ఈ నెల 11 లోపు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు అందివ్వాలన్నారు. అలాగే విద్యార్థుల రోజువారి హాజరు శాతం, మధ్యాహ్నభోజన వివరాలు వంటివి నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉంటూ పాఠశాలలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ పైడి సరళ, హెచ్ఎంలు ప్రభాకర్‌రావు, సలీమ్, రవీందర్, జయ, భద్రయ్య, రవి, నాగేంద్రచారితో పాటు ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్‌బీఎస్ మండల కోఆర్డినేటర్ పదవికి రాజీనామా



ఖానాపురం, డిసెంబర్ 7, ప్రభాతవార్త
రైతుబంధు సమితి(ఆర్‌బిఎస్) మండల కోఆర్డినేటర్ కుంచారపు వెంకట్‌రెడ్డి తాను రాజీనామా చేస్తున్నట్లు ఆయన జిల్లా వ్యవసాయ అధికారికి తన రాజీనామా పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు సమితి ఖానాపురం మండల కోఆర్డినేటర్‌గా మండలానికి నామినేటెడ్ పదవిని ఇవ్వడం జరిగిందని, ప్రస్తుతం తాను పనిచేస్తున్న పార్టీ ప్రభుత్వం ఇటీవల జరిగిన సాధారణ ఎ న్నికల్లో ఓటమి చెందినది కాబట్టి నైతిన బాధ్యత వహిస్తూ నామినేటెడ్‌గా వచ్చిన రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# అటవీ గ్రామాల్లోని గిరిజనులకు వైద్యమో నారాయణే..

**-గర్భిణీ మహిళలకు వైద్యం కోసం పడరాని పాట్లు -రోడ్ల అభివృద్ధికి నోచుకోక బురద రోడ్లే దిక్కు -గర్భిణీ మహిళా ప్రసూతి కావాలంటే బహుదూరం వెళ్ళాల్సిందే రోడ్లు లేక అవస్థలు పడుతున్న ఏజెన్సీ ప్రజలకు ..**






**మేడారం, ప్రభాతవార్త :**
ఏజెన్సీ గ్రామాలలో అడవుల్లో నివసిస్తున్న గిరిజనులకు వైద్యమో నారాయణే అన్న చందంగా మారింది. మండల కేంద్రానికి దూరంగా విసిరిపారేసినట్లుగా అడవుల్లో ఉంటున్న గర్భిణీ మహిళలు పురిటి నొప్పులు వస్తే ప్రసూతి కోసం వెళ్ళాలంటే అడవి గ్రామాల నుండి రోడ్లుకు రావాలంటే కావడిలో మోయాల్సి వస్తుంది. లేకపోతే ట్రాక్టర్లు వేసుకుని రోడ్ల వద్దకు చేరుకోవాల్సిన దుస్థితి నెలకొంది. అక్కడ నుండి అంబులెన్స్ లో గర్భిణీ మహిళను తీసుకువస్తున్న క్రమంలో వర్షాలకు బురద రోడ్లుగా మారి అంబులెన్స్ దిగబడితే గర్భిణీ మహిళ ప్రాణాలు అక్కడే వదలాల్సి వస్తుంది. ఇలాంటి సంఘటనలు తాడ్వాయి మండలంలోని బయ్యక్కపేట, కాల్వపెల్లి, బంధాల, ఏటూరునాగారం మండలంలోని రాంనగర్, రంగాపురం గ్రామాలు, రోడ్లు అభివృద్ధి లేని ప్రదేశాల్లో ఉంటాయి. వ్యాధులు వస్తే రోడ్లు లేకపోవడంతో ట్రాక్టర్లలో వేసుకుని వస్తుంటారు. ఇదిలా ఉండగా అర్ధరాత్రి సమయంలో అంబులెన్స్ వస్తే కారుచీకట్లో మండల కేంద్రానికి తరలించే క్రమంలో బురదలో దిగబడుతుంది. అంబులెన్స్ ను బయటకు తీయాలంటే ట్రాక్టర్ను తీసుకురావాల్సిందే. ఇలాంటి సంఘటనతో ఆలస్యంగా గర్భిణీ మహిళ ను ఎట్టకేలకు మండల కేంద్రంలోని ఆసుపత్రికి తీసుకువస్తారు. అప్పటికే నొప్పులు విషమించి పుట్టబోయే బిడ్డ పురిటిలోనే కన్నుమూస్తుంది. ఇలాంటి సంఘటనలు పైన తెలిపిన అటవీ గ్రామాలలో దరిదాపుగా జరుగుతున్నాయి. గిరిజనులకు వైద్యం కోసం కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలను మంజూరు చేస్తుంది ఆరోగ్య కేంద్రాలను నెలకొల్పి గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్యం అందించుటకు అన్ని సదుపాయాలను కల్పించాలని ఆదేశం ఇస్తుంది. వైద్యుల నిర్లక్ష్యంతో సరైన పరికరాలు లేక సమయానికి వైద్యులు ఉండక రాత్రి సమయాల్లో గిరిజన మహిళలకు పురిటి నొప్పులు వస్తే వైద్యమో నారాయణే అనే చందంగా నడుస్తుంది. ఇదిలా ఉండగా అటవీ గ్రామాల్లోని బీటీ రోడ్లు వేసేందుకు కోట్లాది నిధులను ఖర్చు చేస్తుంది. కాంట్రాక్టర్లు అధికారులు కుమ్మక్కై రోడ్ల నిర్మాణానికి తూట్లు పొడుస్తున్నారు. ఇదిలా ఉండగా రోడ్ల పనులు చేస్తున్న క్రమంలో అటవీ శాఖ అనుమతులు లేవని ఫారెస్టు అధికారులు బంధాల గ్రామపంచాయతీలో బీటీ రోడ్ల నిర్మాణాన్ని నిలిపివేశారు. మూడు విధాలుగా అవస్థలు వస్తుండడంతో గిరిజనులు ఏ విధంగా అభివృద్ధి చెందుతారని ప్రశ్నిస్తున్నారు.

## బాలిక వైద్యం కొరకు రూ.10వేల ఆర్థిక సహాయం

**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**
మండలంలోని ముప్పనపల్లి గ్రామంకు చెందిన తిప్పనపల్లి త్రిషాల్య అనే బాలికకు తీవ్ర జ్వరం రావడంతో వరంగల్ జనతా హాస్పిటల్లో ట్రీట్మెంట్ తీసుకుంటుండగా ఆసుపత్రిలో ఇప్పటికే రూ.1లక్ష ఖర్చు కావడంతో త్రి శాల్యకు ఆసుపత్రి ఖర్చులకు డబ్బులు పెట్టే స్తోమత లేక దాతలు సహాయం కోరారు. తన కూతురును కాపాడగలరని రమేష్ వేడుకున్నారు. దీనితో స్పందించిన ముప్పనపల్లి సహాయ నిధి అధ్యక్షుడు అబ్బు సతీష్ దాతల సహాయంతో గురువారం హాస్పిటల్లో పాపను పరామర్శించి, రూ.10వేలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముప్పనపల్లి సహాయ నిధి సభ్యులు వనం ప్రకాష్, ఎండీ.ఫైజోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## సీతక్క మంత్రి కావటం ములుగు జిల్లా ప్రజల అదృష్టం

**-జాతీయ మిర్చి బోర్డు డైరెక్టర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివ రెడ్డి**

**ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త:**
ములుగు ఎమ్మెల్యే సీతక్క గురువారం తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయటం పట్ల సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి నూతన మంత్రి సీతక్కకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ.. సీతక్కకి మంత్రి పదవి వరించడం ములుగు జిల్లా ప్రజల అదృష్టమని అన్నారు. ఎన్నో ఏళ్ల కల ఈరోజు సాకారం అయిందన్నారు. దశాబ్దాలుగా ములుగు జిల్లాలో పేరుకుపోయిన సమస్యలన్నిటికీ దశలవారీగా నూతన మంత్రి సీతక్క దారి చూపుతారని సాంబశివరెడ్డి అన్నారు. నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, నూతన మంత్రి వర్గానికి సాంబశివ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కాంగ్రెస్ కార్యకర్తలకు మిఠాయిలు పంచి సంబరాలు చేశారు.



## నీట మునిగిన పంటలను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



**ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త:**
మిచాంగ్ తుఫాన్ వల్ల వరి, మిర్చి, పత్తి, మొక్కజొన్న పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, అగ్రికల్చర్ అధికారులతో రెవెన్యూ అధికారులతో నష్ట పోయిన పంటలను సర్వే చేయించి రైతులను ఆదుకోవాలని, కాంగ్రెస్ మండల పార్టీ చిటమట రఘు, మండల కాంగ్రెస్ నాయకులు వడ్ల కేంద్రాలను, నేల వాలిన వరి పంటలను పరిశీలించారు. అకాల వర్షాల వల్ల వరి మిర్చి పంటలు దెబ్బతిన్నాయిన, చేతికి వచ్చిన వరి పంట ఈదురు గాలులతో వచ్చిన వర్షానికి నేల మీద పడిపోందని, మిర్చి తోటలలో వర్షపు నీరు నిల్వడంతో మిర్చి తోటలు దెబ్బతిన్నాయని అన్నారు. ఏటూరునాగారం మండలంలో వడ్ల కళ్ళల్లో ఉన్న వడ్లు వర్షానికి తడిచి మొలకలు వచినయని, అందుకే రైతులను ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, అధికారులను ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.ఖలీల్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండి.గౌస్, ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు చేల వినయ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో టీచర్ల సమస్యలు పరిష్కారం

**పెండింగ్ బిల్లులు, డీఏ బకాయిల చెల్లింపు**
**317 జీవో బాధిత ఉపాధ్యాయులకు న్యాయం**
**ఎస్టీయు ములుగు జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్**
**ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి శిరుప సతీష్ కుమార్**





**ములుగు, డిసెంబర్ 7, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి, ములుగు నియోజకవర్గం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న గిరిజన సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ప్రమాణ స్వీకారం చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని ఎస్టీయు ములుగు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏళ్ల మధూసూదన్, శిరుప సతీష్ కుమార్లు ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సందర భంగా విద్యాశాఖపై అన్ని ఉపాధ్యాయ సంఘాలతో రాష్ట్ర స్థాయిలో సమీక్షా సమావేశం నిర్వహించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా ప్రగతికి తగిన విధంగా కొత్త ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారన్నారు. అదే విధంగా ఉపాధ్యాయుల సమస్యలు ముఖ్యంగా పెండింగ్ బిల్లులు విడుదల, డీఏ బకాయిల చెల్లింపు, 317 జీవో బాధిత ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాలల్లో స్కావెంజర్ల నియామకం, కేజిబివి ఉద్యోగుల రెగు ్యలరైజ్ తదితర సమస్యలపై దృష్టి సారించి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా ప్రభుత్వం చొరవ చూపాలని వారు అన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు పరిష ్కరించి వారికి తగిన న్యాయం చేయాలని జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్, జిల్లా ప్రధాన కార్యదర్శి శిరుప సతీష్ కుమార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## మోడీ నాయకత్వంలోనే దేశానికి రక్ష



**తొర్రూరు, డిసెంబర్ 07, ప్రభాతవార్త**
ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశానికి శ్రీరామరక్ష ఉంటుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రామచందర్ రావు అన్నారు.గురువారం తొర్రూరు పట్టణంలోని 3,4 వార్డులకు చెందిన తూర్పాటి శివ,తూర్పాటి సునిల్,తూర్పాటి సునిల్,తూర్పాటి రమేష్,తూర్పాటి చిరంజీవి,తూర్పాటి సంజయ్,సిరిపాటి అనిల్,పత్తి పవన్,బోడపర్తి పాండు,తూర్పాటి విజయ్,అల్లం షారుప్,ఛార్ల విజయ్ లతో పాటుగా 100 మంది యువకులు హిందుత్వ భావజాలం,ప్రధాని నరేంద్ర మోడీ సుపరిపాలన పట్ల ఆకర్షితులై బీజేపీ తొర్రూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు.జిల్లా అధ్యక్షుడు రాంచందర్ రావు,బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రాంమోహన్ రెడ్డిలు వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ భారత్ ను విశ్వ గురువుగా చేయాలనే సంకల్పంతో అహర్నిశలు కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం సురక్షితంగా,సుభిక్షంగా ఉంటుందని,పేదలకుకష్టాలు స్వయంగా అనుభవించిన వ్యక్తిగా తన లాంటి ఇబ్బందులు మరెవ్వరూ పడకుండా పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ మోడీ పేదల పక్షపాతిగా మారిపోయాడని తెలిపారు.రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ మోడీ సుపరిపాలన పట్ల ఆకర్షితులై బీజేపీలో యువకులు చేరడం అభినందనీయమన్నారు.తెలంగాణలో ప్రతీ గ్రామంలో యువత మోడీ నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.బీజేపి పోరాటంతోనే తెలంగాణలో కేసిఆర్ కుటుంబ పాలన,నియంత పాలన అంతం అయిందని,పాలకుర్తి ప్రజలకు విముక్తి లభించిందని తెలిపారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ విజయం కోసం ప్రతీ ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి,15వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్,ఎస్సీ మోర్చా అర్బన్ అధ్యక్షుడు మంగళపల్లి యాకయ్య,అర్బన్ ప్రధాన కార్యదర్శి ఫైండ్ల రాజేష్,గంధం రాజు,నర్కుటి ఛలపతి రాజ్,కాగు నవీన్,నూకల నవీన్,శ్రీనాథ్,శివ,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కేబినేట్‌లో 'కొండా'కు చోటు

### స్త్రీ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిగా కొండా సురేఖ

### ఓరుగల్లు ఉమ్మడి కాంగ్రెస్‌లో నయాజోష్

### సంబరాల్లో అనుచరులు, కార్యకర్తలు






మొదటిపేజీ తరువాయి

దీంతో ఓరుగల్లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల్లో నయాజోష్ నెలకొంది. ఓరుగల్లు తూర్పునుండి శాసన సభకు ఎన్నికైనా కొండా సురేఖ మంత్రి కావడం తమ అదృష్టమని తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు ఓరుగల్లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న కొండా అనుచరులు సంబరాలు జరుపుకున్నారు. కాగా ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్‌కు గత పూర్వ వైభవం వస్తుందనే ఆశాభావాన్ని ఓరుగల్లు కాంగ్రెస్ శ్రేణులు వ్యక్తం చేస్తున్నారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన కొండా సురేఖ 1995లో భర్త మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు ప్రోత్సాహంతో రాజకీయ అరంగ్రేటం చేసి మొట్టమొదటగా గీసుగొండ ఎంపిపిగా మొదలైన రాజకీయ ప్రస్థానం రెండు సార్లు శాయంపేట నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. మూడో సారి పరకాల శాసన సభ్యురాలిగా ఎన్నికై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా స్త్రీ శిశు శాఖామంత్రిగా వైఎస్ క్యాబినెట్‌లో చోటు దక్కించుకున్నారు. అనంతరం 2014లో మారిన రాజకీయాల పరిణామాల నేపథ్యంలో వరంగల్ తూర్పునుండి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొందారు. అనంతరం 2018లో టిఆర్ఎస్ అధినేత కేసిఆర్‌ను విభేదించి ఆ పార్టీకి రాజీనామా చేసి 2018లో కాంగ్రెస్ సొంతగూటికి చేరారు. నాడు అదిష్టానం పరకాల నుండి టిక్కెట్ కేటాయించగా పోటీ చేసి ఓడిపోయారు. నాటి నుండి నేటి 2023 వరకు పదవి లేకున్నా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ టిపిసిసి అధ్యక్షులు ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డికి విధేయురాలుగా ఉంటూ కాంగ్రెస్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ వస్తున్నారు. కాగా ఇటీవల జరిగిన రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో ఓరుగల్లు తూర్పు నుండి కాంగ్రెస్ అదిష్టానం టిక్కెట్ కేటాయించగా తూర్పు నుండి గణవిజయం సాధించి తెలంగాణ రాష్ట్ర క్యాబినేట్‌లో చోటు దక్కించుకున్నారు. గతంలో వైఎస్ క్యాబినేట్‌లో దక్కించుకున్న మంత్రిత్వ శాఖనే నేడు సీఎం రేవంత్ కేటాయించడం గమనార్హం.

**తెలంగాణ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి కొండాసురేఖ జీవిత చరిత్ర**

పేరు: కొండా సురేఖ
(వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే)
భర్త: కొండా మురళీధర్‌రావు(మాజీ ఎమ్మెల్సీ)
కూతురు: సుస్మితపటేల్
అల్లుడు: అప్పాల అభిలాష్
మనుమరాలు: శ్రేష్టపటేల్
మనుమడు: శ్రీయాన్ష్‌మురళీకృష్ణపటేల్



పుట్టినతేది: 19-08-1965
పుట్టిన ఊరు: ప్రస్తుత వరంగల్
విద్యార్హత: బికాం
ప్రొఫెషన్: రాజకీయం

- బీసీ పద్మశాలీ సంఘానికి చెందిన తుమ్మ సురేఖ కొండా మురళిని ప్రేమ వివాహం చేసుకున్నారు.
- 1995లో గీసుగొండ మండలం నుండి ఎంపిపిగా ఎన్నికయ్యారు.
- 1999లో వరంగల్ జిల్లా శాయంపేట ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.
- 2004లో మరోసారి శాయంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అయ్యారు.
- వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రిగా పనిచేశారు.
- 2009లో పరకాల ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.
- 2014లో టిఆర్ఎస్ పార్టీ తరుపున వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అయ్యారు.
- 2018లో తిరిగి కాంగ్రెస్ పార్టీ తరుపున పరకాల బరిలో నిలిచి ఓటమి చెందారు.
- ప్రస్తుతం వరంగల్ తూర్పు నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.
- రేవంత్‌రెడ్డి క్యాబినెట్‌లో మంత్రి అయ్యారు.



## సీఎం రేవంత్ క్యాబినెట్ టీమ్‌లో ఓరుగల్లు మహిళా ఫైర్‌బ్రాండ్స్

### ఎమ్మెల్యే సురేఖ, సీతక్క - ముందే చెప్పిన వార్త

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:





ఓరుగల్లు మహిళా లోకానికే ఆదర్శంగా రాజకీయాల్లో దూసుకెళ్తున్న తెగువ, తెగింపు, పట్టుదల ఉన్న మహిళా ఫైర్‌బ్రాండ్స్‌గా పేరున్న శ్రీమతి కొండా సురేఖ ములుగు ఎమ్మెల్యే సీతక్కకు గురువారం జరిగిన మంత్రి వర్గ విస్తరణలో చోటుదక్కింది. కాగా ఓరుగల్లు మహిళా ఫైర్‌బ్రాండ్‌కు రేవంత్ క్యాబినేట్‌లో చోటుదక్కుతుందని వార్త దినపత్రిక ముందే చెప్పింది. రెండు రోజుల క్రితం క్యాబినెట్‌లో ఓరుగల్లు మహిళా ఫైర్‌బ్రాండ్ అనే శీర్షికతో వార్త దినపత్రిక కథనాన్ని వెలుబుచ్చిన విషయం విధితమే. కాగా రేవంత్ విధేయురాలుగా అదిష్టానానికి నమ్మిన బంటుగా కాంగ్రెస్ పార్టీలో పేరున్న సురేఖ, సీతక్కలకు కాంగ్రెస్ అదిష్టానం రాష్ట్ర క్యాబినేట్‌లో మొదటి దఫాలోనే అవకాశం ఇస్తుందని భావించినప్పటికీ రెండు రోజులుగా ఉత్కంఠత నెలకొంది. కాని అనుకున్నట్లుగానే అదిష్టానం కాంగ్రెస్ అదిష్టానం ఇద్దరి పేర్లు ఖరారు చేయడం సీఎం రేవంత్ క్యాబినేట్‌లో ఓరుగల్లు నుండి ఇరువురి ఫైర్‌బ్రాండ్స్‌కు చోటుదక్కడం విశేషం.

## రేవంత్‌రెడ్డి సీఎంగా ప్రమాణస్వీకారం పట్ల పెంబర్తిలో సంబరాలు





జనగామ టౌన్, డిసెంబరు 7 ప్రభాతవార్త :

జనగామ జిల్లా పెంబర్తిలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడంపట్ల కాంగ్రెస్ నాయకులు పెంబర్తి గ్రామ ప్రచార కమిటీచైర్మన్ గోదల వంశీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం బాణసంచా కాల్చి ఘనంగా సంబరాలను నిర్వహించారు. ఈసందర్భంగా గోదల వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్లుతుందన్నారు. సోనియా, రాహుల్ ప్రవేశ పెట్టిన ఆరు సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేవిధంగా కృషి చేస్తామని, జనగామ జిల్లాను అభివృద్ధి పథంలో ఉండేవిధంగా కృషిచేస్తామని తెలిపారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గొలుసుల దుర్గేశ్, సంపత్, శివాజీ, బిక్కిలింగం, ఆత్మకూరు భాను, బుర్ర మహేందర్, కర్ణాకర్, సుధాకర్, దయాకర్, దుర్గాచలం, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## వంగాల చిరంజీవి మృతదేహాన్ని సందర్శించిన ఎర్రబెల్లి



దేవరుప్పుల, డిసెంబరు 7 ప్రభాతవార్త :

దేవరుప్పుల మండలం ధర్మాపురం గ్రామానికిచెందిన బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు వంగాల చిరంజీవి బుధవారం బైక్ ప్రమాదంలో మరణించారు. ఈసందర్భంగా చిరంజీవి మృతదేహాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చూసి కంటతడి పెట్టుకున్నారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి అన్నివిధాలుగా అండగా ఉంటానని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లాసుందర్ రాంరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశం, మండల నాయకులు కొల్లూరి సోమన్న, చింత రవి, ఏల సుందర్, సుడిగెల హనుమంతు, కోతిప్రవీణ్, జోగు సోమనర్సయ్య, గద్దం రాజు, మేడ వెంకటేశ్, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన రంజిత్‌రెడ్డి



ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 7 ప్రభాతవార్త :

ఎల్‌బీ స్టేడియంలో రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్‌ను వరంగల్ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నేత వీరమల్ల రంజిత్‌రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రైతులు, తెలంగాణ ప్రజలు సంక్షేమ పాలనను చూడబోతున్నారని అన్నారు. అన్నివర్గాల ప్రజలకు సమన్యాయం జరిగే విధంగా పాలన ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించి అధికారంలోకి తీసుకువచ్చినందుకు ఆయన రాష్ట్రప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

# కొండా సురేఖ అను నేను.. మంత్రిగా ప్రమాణ స్వీకారం

## క్యాబినేట్‌లో 11 మంది మంత్రులు కొలువు.. జనసంద్రంగా ఎల్బీ స్టేడియం

## సోనియా, ఖర్గే, రాహుల్, ప్రియాంక హాజరు

## సురేఖమ్మ ప్రమాణ స్వీకారంలో కొండా అభిమానుల కేరింతలు

పోచమ్మ మైదాన్, ప్రభాతవార్త

హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటులో భాగంగా మొదటగా 2వ తెలంగాణ ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. తెలంగాణ ప్రజల ప్రభుత్వం పేరుతో కొత్త క్యాబినేట్ కొలువైంది. కార్యక్రమంలో ఏఐసిసి అగ్రనేతలు సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కర్ణాటక సిఎం సిద్దరామయ్య డిప్యూటీ సిఎం డి.కె.శివకుమార్ తదితరుల సమక్షంలో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డితోపాటు డిప్యూటీ సిఎంగా మల్లు భట్టి విక్రమార్క, పదిమంది మంత్రులతో పాటు స్వీకర్‌గా గడ్డం ప్రసాద్‌తో గవర్నర్ తమిళి సై సౌందర్య రాజన్ ప్రమాణం చేయించారు. ముఖ్యంగా ప్రమాణ స్వీకారంలో కొండా సురేఖ పేరు వినవడగానే కొండా అభిమానులు, కార్యకర్తల కేరింతలతో ఎల్బీ స్టేడియం దద్దరిల్లింది. స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం కొండా సురేఖ ఏఐసిసి అగ్రనాయకురాలైన సోనియా గాంధీ దగ్గరికి వెళ్లి ఆమె ఆశీర్వాదం తీసుకోగా సురేఖమ్మను ఆలింగనం చేసుకుని ఆశీస్సులు అందజేశారు.

### కొండా సురేఖమ్మ ప్రస్థానం

కొండా సురేఖ

జననం : 19 ఆగస్ట్ 1965

భర్త : కొండా మురళీధర్ రావు, మాజీ ఎమ్మెల్సీ

ఊరు : ఊకల్ గ్రామం, వరంగల్ జిల్లా

నియోజకవర్గం : తూర్పు వరంగల్

రాజకీయ ప్రస్థానం : 1995లో మండల పరిషత్‌కు ఎన్నికయ్యారు.

1996లో ఆంధ్రప్రదేశ్ పిసిసి సభ్యురాలిగా నియామకం అయ్యారు.

1999, 2004లో శాయంపేట శాసన సభ్యురాలిగా ఎన్నికయ్యారు.

2009లో పరకాల శాసన సభ నియోజకవర్గం శాసన సభ్యురాలుగా ఎన్నియ్యారు.

వైఎస్. రాజశేఖర్ రెడ్డి మంత్రి వర్గంలో ఆమె మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం, బధిరుల సంక్షేమ మంత్రిగా పని చేశారు. కొన్నాళ్ల పాటు వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు.

2014లో టిఆర్ఎస్‌లో చేరి వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2018లో మళ్లీ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో చేరారు.





# ఉపాధి పనులు లేక ఉసూరుమంటున్న పేదలు ..!

## అధికారుల నిర్లక్ష్యధోరణి, ప్రజాప్రతినిధుల్లో పట్టింపులేదు

## గోసపడుతున్న ఏజెన్సీలో వందలాది కుటుంబాలు

## ముత్తపలప చెట్లతో చీపుర్లు, ఉసిరికాయ సేకరణతో ఉపాధి

## ఐటిడిఏ పట్టింపులేదు, ఇతర అధికారుల ప్రజాసమస్యలపై దృష్టి ఏది?

మేడారం, ప్రభాతవార్త :

ఏజెన్సీ ప్రాంతంలో ఉపాధి పనులు లేక పేద ప్రజలు ఉసురుమంటున్నారు. ఏడు నెలలుగా ఎలాంటి ఉపాధి కల్పించే పనులు దొరకడం లేదు. ఒక్కొక్క కుటుంబంలో రెండు, నలుగురు సభ్యులు ఉంటున్నారు. వీరికి చదువుకొని ఉన్నత చదువులు చదివినా ఉద్యోగాలు లేక కుటుంబాలపై ఆధారపడిన నిరుద్యోగ యువతీ యువకులు బతుకు భారం అయ్యి నివసిస్తున్నారు. పనులు లేకపోవడంతో తల్లిదండ్రులపైనే భారంగా మారారు. పోషణకు దోహదపడేవి లేకపోవడంతో ఆకలికేకలతో అలమటిస్తున్నారు గ్రామాలలోని ప్రజల జీవన విధానం ఈ విధంగా నెలకొంది. వందలాది కుటుంబాలు పనుల కోసం ఎదురుచూస్తూ రోజులు వెళ్లదీస్తున్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితులు నెలకొన్నాయి. కుటుంబసభ్యులు అంతా ఒక రోజు తింటే మరుసటి రోజు పస్తులు ఉండడమే అవుతుందంటున్నారు.

### పనులు లేక గోస పడుతున్న గొత్తికోయలు

పొరుగు రాష్ట్రాల నుండి వలస వచ్చిన గొత్తికోయలు పనులు లేక గోసపడుతున్నారు. మండల వ్యాప్తంగా 18 గ్రామాల్లో నివసిస్తున్నారు. లవ్వాల, చింతలమోరి, నీలాలతోగు, బయ్యక్కపేట, మొండ్యాలతోగు ఏరియాలలో గల గొత్తికోయలు అడవిలో లభించే ముత్తవలప చెట్లను సేకరించి వాటిని అమ్ముకాలు చేస్తున్నారు. చీపుర్లుగా కట్టలుగా చేసి ఉద్యోగులు, పట్టణ ప్రాంత వ్యాపారులకు విక్రయిస్తున్నారు. పైన తెలిపిన ప్రాంతాలలో అడ్డాలుగా పెట్టి ఉసిరికాయలను అమ్మితే వచ్చిన డబ్బులతో ఇండ్లల్లో కావాల్సిన సరుకులను కొనుక్కుంటున్నారు. పోషణకు కావాల్సిన సరుకులు రావడంతో సమస్య తీరుతుంది. అదేవిధంగా ముత్తపలక చెట్లను కోసి వాటిని చీపుర్లుగా కట్టలు కట్టి పలు ప్రాంతాలలో బయట మార్కెట్లలో విక్రయిస్తున్నారు. వీటితో ఇండ్ల ముందట గల వాకిళ్లను ఊడవడం, ఉద్యోగుల ఇండ్లలో పారిశుద్ధ్యాన్ని దులపడం వంటి పనులకు దోహద పడుతున్నాయి.

### పేదల సమస్యలను పట్టించుకునే వారే లేరు

ఏజెన్సీ గ్రామాలలో నెలకొన్న పేద ప్రజల సమస్యలను పట్టించుకున్న వారే లేరని ఆరోపిస్తున్నారు. ఏడాది కాలంగా ఉపాధి కల్పించే పనులు చేపట్టడం లేదని పేద కూలీలు అంటున్నారు. ప్రభుత్వం ద్వారా చేపట్టే ఈజీఎస్ పనులు మాత్రం ఎక్కడ కానరావడం లేదు. వీటిని చేపట్టే అధికారులు మాత్రం ఆఫీసులకు రావడం, వెళ్లడమే చేస్తున్నారు. అధికారులు ఇలా ఉండగా ప్రజాప్రతినిధులు మాత్రం చొరవ చూపిన దాఖలాలు లేవంటున్నారు. ఎవ్వరికి వారే స్వయం పనుల కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నారే తప్ప గ్రామాల్లో నివసిస్తున్న పేద ప్రజలను పట్టించుకున్న దాఖలాలు లేవంటున్నారు. ఇప్పటికైనా గ్రామాల్లో పేదలకు ఉపాధి కల్పించే పనులను చూపెట్టాలని కూలీలు కోరుతున్నారు.





# రోడ్లను ఆక్రమిస్తే కఠినచర్యలు తప్పవు

## - సీఐ ఎలబోయిన శ్రీనివాస్‌యాదవ్

జనగామ, డిసెంబరు 7 ప్రభాతవార్త :

రోడ్లను ఆక్రమిస్తే కఠినచర్యలు తప్పవని సీఐ ఎలబోయిన శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. గురువారం జిల్లాకేంద్రంలోని రైల్వేస్టేషన్ నుంచి ప్రధాన కూడలి వరకు రోడ్లకు ఇరువైపులా రోడ్లను ఆక్రమించిన దుకాణదారులు, చిరువ్యాపారులకు ఈసందర్భంగా హెచ్చరికలు జారీచేశారు. ఈమేరకు పలువురు దుకాణాదారుల బోర్డులు, డబ్బాలను వస్తు సామాగ్రిని మున్సిపల్ అధికారులకు అప్పగించారు. ఈసందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యాపారులకు, చిరువ్యాపారులకు సూచనలతో కూడిన హెచ్చరికలు జారీచేస్తు ప్రజావ్యవస్థకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తమ వ్యాపారాలను కొనసాగించుకోవాలని, ఎవరైనా నిబంధనలు ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. అలాగే దుకాణదారులు తమ దుకాణం ముందు నిలిపిన వాహనాలకు వారిదే బాధ్యత ఉండాల్సిందని తెలిపారు. వాహనదారులకు ఇబ్బందులు కలిగించేలా వాహనాలు నిలిపినచో ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో జనగామ ఎస్ఐలు సృజన్, అరుణ్, శ్వేత, తిరుపతితోపాటు కానిస్టేబుళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.

వరంగల్ వార్త

# నూతన వ్యాపారాన్ని ప్రారంభించిన నగర మేయర్



పోచమ్మ మైదాన్, డిసెంబర్ 07, ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ మహానగరం 13వ డివిజన్ ఎల్.బి.నగర్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన జోషి సోలార్ ఏజెన్సీ వ్యాపార సముదాయాన్ని నగర మేయర్ గుండు సుధారాణి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సురేష్‌జోషి, బస్వరాజు కుమారస్వామి, బస్వరాజు శిరీష శ్రీమాన్, మాజీ కార్పొరేటర్ శారద జోషి, దేశాయిపేట్ వర్తక సంఘం శాశ్వత అధ్యక్షులు ఆడెపు రవీందర్, వ్యాపార వేత్తలు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఓంసార్ మల్టీస్పెషాలిటీ హాస్పటల్ ప్రారంభం



పాలకుర్తి, డిసెంబరు 7 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలకేంద్రంలో మండలకేంద్రానికి చెందిన స్త్రీల ప్రముఖ సీనియర్ వైద్యనిపుణురాలు డాక్టర్ అవిరినేని అపర్ణ నూతనంగా ఏర్పాటు చేసిన ఓంసార్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని ముఖ్య అతిథులుగా డాక్టర్ పర్వ కోదండ రామారావు, తిరుమల మెడికేర్ ప్రైవేటు లిమిటెడ్ చైర్మన్, డాక్టర్ పర్వ అంజనీదేవి కళ్యాణి హాస్పటల్ ఎండి హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో పాలకుర్తి ఎస్ఐ తాళ్ల శ్రీకాంత్, సర్పంచ్ వీరమనేని యాకాంతరావు తదితరు పాల్గొన్నారు.

# నేటినుంచి ఎంఫార్మసీ సెకండ్ సెమిస్టర్ పరీక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 7 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్శిటీ పరిధిలోని ఎం ఫార్మసీ రెండవ సెమిస్టర్ పరీక్షలు ఈనెల 8నుంచి ప్రారంభమవుతాయని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు.

ఈ పరీక్షలు 8, 11, 13, 15తేదీలలో మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల వరకు జరుగుతాయని, మిగతా వివరాలకు కేయూ వెబ్‌సైట్‌ను చూడగలరని అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ సిహెచ్.రాధిక తెలిపారు.

# కేయూలో అవగాహన సదస్సు

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 7 ప్రభాతవార్త :

కేయూ సెనెట్‌హాల్‌లో నేడు(శుక్రవారం) ఉదయం 11గంటలకు ఒకరోజు అవగాహన సదస్సు ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ అండ్ కెరీర్స్ ఇన్ ఐపీఆర్ అవేర్నెస్ ప్రోగ్రాం అనే అంశంపై నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్.ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమంలో విషయ నిపుణులతోపాటు ముఖ్య అతిథిగా వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్, అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో బోధనా సిబ్బంది, పరిశోధకులు హాజరు కావాలని వారు తెలిపారు.

# సాంప్రదాయసిద్ధంగా ద్వార గుమ్మం ప్రతిష్ట

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 7 ప్రభాతవార్త

నేరేడుచర్లలో సుమారు రూ.2 కోట్లతో నిర్మిస్తున్న శ్రీకోదండ రామాలయంలో గురువారం సాంప్రదాయసిద్ధంగా ద్వార గుమ్మ ప్రతిష్టను నిర్వహించారు.స్థానిక తహసిల్దార్ కార్యాలయం సమీపంలో రాచకొండ రామచంద్రరావు సోదరులు, కుటుంబసభ్యులు 18గుంటల స్థలాన్ని విరాళంగా ఇవ్వగా దాతల సహకారంతో విరాళాలను సేకరించి కోదండ రామాలయ నిర్మాణాన్ని చేపట్టారు.ఆలయ నిర్మాణంలో భాగంగా నేడు వేదపండితులచే వేదమంత్రాలతో ద్వార గు మ్మ ప్రతిష్టను చేపట్టారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు,మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్,ఆలయ నిర్మాణ కమిటి చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి,మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు,మేనేజర్ అశోక్‌రెడ్డి,కౌన్సిలర్ తాళ్లూరి సాయి,పట్టణ ఆర్యవైశ్యసంఘ అధ్యక్షుడు పాల్వాయి రమేష్,వాసవిక్లబ్ అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్,ప్రముఖులు పులిజాల వెంకటరమణారావు,చింతకుంట్ల శ్రీను,మెట్టు వేణుగోపాల్‌రెడ్డి,కొణతం సీతారాంరెడ్డి,మాశెట్టి సైదయ్య,అమరవరపు భరత్,రాగిరెడ్డి గోపాల్‌రెడ్డి,జెట్టి వెంకన్న,చిత్తనూరి సత్యనారాయణ,నిమ్మగడ్డ సుబ్బారావు,మహేష్,కుంకు చిన్నయ్య,యర్రంశెట్టి సత్యనారాయణ,నామ సత్యనారాయణ,గుండా సత్య నారాయణ, బట్టు మధు,కాలం సైదులు,పొనుగోటి జంగయ్య, రాంబాబు,



సైదులు, మాధవరెడ్డి, నారాయణ, గాంధీ, ప్రభాకర్‌రెడ్డి, ధనుంజయ నాయుడు, బాల వెంకటేశ్వర్లు, తాటికొండ శ్రీరాంరెడ్డి, తాటికొండ సత్య నారాయణరెడ్డి, జిన్నారెడ్డి వీరారెడ్డి, శ్రీను, గిరి చిట్యాల శ్రీను, హరి, ధనమూర్తి,రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడ చూసిన కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్

-రేవంత్ ప్రమాణ స్వీకారానికి కదిలిన కాంగ్రెస్ దండు

-తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీలో చేరికలు పర్వం మొదలైంది

తుంగతుర్తి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:

రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం కొలువుదీరడంతో తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీలో బిఆర్ఎస్ పార్టీ నుండి చేరికల పర్వం మొదలైంది. మండల పరిధిలోని బండరామారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీలకు చెందిన 50కుటుంబాలు ఎంపిటిసి మడ్డి నాగలక్ష్మీకృష్ణమూర్తి, జిల్లా నాయకులు రేగటి రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామంలో నినాదాలు చేస్తూ కాంగ్రెస్ జెండాలు చేతబూని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పులపాలు చేశారని ప్రజలందరూ ఈ నిరంకుశ బిఆర్ఎస్ పాలనను అంతం చేసి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అన్నారు. సోనియాగాంధీ ప్రకటించిన ఆరు డిక్లరేషన్‌లను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో గడగడపకు తీసుకువెళ్తామన్నారు. అనంతరం హైద్రాబాద్‌లోని లాల్ బహుదూర్ స్టేడియంలో జరిగిన



రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కేరింతల కొడుతూ మహిళల కోలాటాలతో ర్యాలీగా భారీగా తరలివెళ్లారు. 15 సంవత్సరాలు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ కార్యకర్తల్లో రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో కొత్త జోష్ కనిపించింది. ఈ కార్యక్రమంలో పొడేటి యాదగిరి, ఆకారపు వెంకన్న, రమేష్, సురేందర్, రవీందర్, కిరణ్, నిమ్మల శేఖర్, నరసింహచారి, ఆకారపు మనిచెంద్, కోరుకొప్పుల నరేష్, పెండెం చంద్రశేఖర్, నాగరాజుతో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు తరలివెళ్లారు.

## ఈనెల 12 నుండి గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మెను జయప్రదం చేయండి

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 7 ప్రభాతవార్త

ఆల్ ఇండియా గ్రామీణ డాక్‌సేవక్ యూనియన్,నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్‌సేవక్‌ల పిలుపుమేరకు ఈనెల 12నుండి గ్రామీణ తపాలా ఉద్యోగులు చేపట్టిన సమ్మెను జయప్రదం చేయాలని గురువారం నేరేడుచర్ల పోస్టాఫీస్‌లో సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గ్రామీణ తపాలా ఉద్యోగుల సూర్యాపేట డివిజన్ కన్వీనర్ జి.నాగరాజు మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులకు 8గంటల పని, పెన్షన్‌తో సహా అన్ని ప్రయోజనాలు మంజూరు చేయాలని,సీనియర్ ఉద్యోగులకు 12,24, 36సంవత్సరాల సర్వీస్‌కు అదనపు ఇంక్రిమెంట్ మంజూరు చేసి ఆర్థిక ఉన్నతి కలి ్పంచాలని, గ్రూప్ ఇనూ ్సరెన్స్ రూ.6లక్షలకు,గ్రాటు ్యటీ రూ.5 లక్షలకు పెంచాలని,కుటుంబసభ్యులకు వైద్యసౌకర్యం కలి ్పంచాలని, టార్గెట్ మేళా వేధింపులను నిలిపివేయాలని తదితర సమస్యల పరిష్కారం కోసం సమ్మెను చేపట్టినట్లు తెలిపారు.ఈ సమ్మెలో గ్రామీణ తపాలా ఉద్యోగులందరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బిపిఎంలు రామ నర్సయ్య, రమేష్,జ్యోతి, చెన్నయ్య, పుల్లయ్య, నారాయణ, అశ్విని, ఉష, సునీత, శివ తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సిపిఐ అభినందనలు

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 7 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంత్రిగా బాధ్యతలు చేపట్టడం అభినందనీయమని సిపిఐపార్టీ జిల్లా కార్యవర్గసభ్యులు ధూళిపాల ధనుంజయనాయుడు తెలిపారు.గురువారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయ న మాట్లాడుతూ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడంతోపాటు గృహాలు లేనివారిని గుర్తించి డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు.ఉపాధి పథకంలో కూలీలందరికీ 200రోజులు పని కల్పించి ప్రతిరోజు రూ.600లు కూలీ వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. దళితుల కు దళితబంధు పథకం అమలు చేయాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఐపార్టీ పట్టణ,మండల కార్యదర్శులు యల్లబోయిన సింహాద్రి,కత్తి శ్రీనివాసరెడ్డి,వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం,చిలకరాజు శ్రీను,లక్ష్మి,అమరారపు పున్నయ్య, ఊదర వెంకన్న,అంబటి భిక్షం,ముళ్ల జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ గెలుపుకు కృషి చేసినవారందకి ధన్యవాదాలు

.... యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్

మర్రిగూడ,7డిసెంబర్,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేసి,ఎమ్మెల్యేగా కోమటిరెడ్డి రాజ గోపాల్‌రెడ్డిని గెలిపించిన నాయకులు, కార్యకర్తలు,ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని మర్రిగూడ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బేత వెంకటేష్ అన్నారు.రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన ఎనుముల రేవంత్‌రెడ్డికి, మంత్రివర్గంలో పదవులు పొందిన నాయకులకు వెంకటేష్ హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బుసిరెడ్డి

పెద్దవూర, డిసెంబర్ 7 ప్రభాతవార్త:



పెద్దవూర మండలం పర్వేదుల గ్రామ వాస్తవ్యులు అల్లుబెల్లి ఆదిరెడ్డిజీవన కూతురు సాయిప్రియ వివాహం హైద్రాబాద్‌లోని ఈదులకంటి రామిరెడ్డి గార్డెన్స్ నందు సాయిప్రియ నిరంజన్‌రెడ్డిల వివాహ మహోత్సవానికి బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండలం వైస్ ఎంపిపి యడవల్లి దిలీప్‌కుమార్‌రెడ్డి, తిరుమలగిరిసాగర్ మండలం మైనార్టీ సెల్ అధ్యక్షుడు నయీమ్‌పాష, షేక్ ముస్తాఫా, మాజీ కోఆపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి, అబ్దుల్ కరీం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు హద్దు చేసిన స్తంభం

మునగాల, డిసెంబర్ 7 ప్రభాతవార్త

సీసీ రోడ్డు మధ్యలో హద్దుగా విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేసిన ఘటన మండల పరిధిలోని ఇందిరానగర్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామాల్లో 8-10 అడుగుల వెడల్పు సీసీ రోడ్డు వేసే క్రమంలో విద్యుత్ స్ ్తంభాన్ని మధ్యలో ఉంచి సీసీ రోడ్డు వేయడంతో కాంట్రాక్టర్ తప్పిదమో, అధికారుల తప్పిదమో తెలియని పరిస్థితి. దీంతో పాదచారులు మినహా కార్లు, ట్రాక్టర్లు, భారీ వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. చూడటానికే రోడ్డు సెంట్రల్‌లో ఐరన్ పోల్‌తో కూడిన విద్యుత్ స్తంభం ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం పొంచి ఉందోనని గ్రామస్తులు వాపోతున్నారు. పేరుకే సీసీ రోడ్డు ఉపయోగకరంగా లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ సీసీ రోడ్డు ఏర్పాటులో ఎవరి తప్పిదమో ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. గ్రామాల్లో అంతర్గత రహదారులు బాగుండాలని ఏర్పాటు చేసిన సీసీ రోడ్లకు స్తంభం అడ్డుగా ఉండడం పట్ల పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.

## బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడుగా గుండ్ల లాలయ్య గౌడ్ ఎన్నిక

గుర్రంపోడ్, డిసెంబర్ 7, ప్రభాతవార్త:



బిసి సంక్షేమ సంఘం నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షునిగా గుర్రంపోడ్ మండలం బొల్లారం గ్రామానికి చెందిన పామనగుండ్ల లాలయ్య గౌడ్ నియమిస్తూ బిసి సంక్షేమ జాతీయ అధ్యక్షులు గండి చెరువు వెంకన్న గౌడ్ నియామక పత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా లాలయ గౌడ్ మాట్లాడుతూ బిసిల అభివృద్ధికి సహకరిస్తూ ఎల్లవేళలా అందు బాటులో ఉంటానని తెలియపరిచారు. తనపై ఉన్న నమ్మకంతో అధ్యక్షునిగా నియమించిన గండిచెరువు వెంకన్న గౌడ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయితరాజు నాగరాజు, ఆంజ నేయులు, పిల్లి వెంకన్న, మర్రి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కుంగిపోయిన పెనుబల్లి వంతెనను పరిశీలించిన చైర్‌పర్సన్



కొత్తగూడెం, డిసెంబర్ 7 - ప్రభాతవార్త: మిచౌంగ్ తుఫాన్ కారణంగా పాతకొత్తగూడెం నుంచి పెనుబల్లి వెళ్లే గ్రామం మధ్యలో ఉన్న వంతెన కుంగిపోయింది. దీంతో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి కౌన్సిలర్లతో కలిసి వంతెనను పరిశీలించారు. తాత్కాలిక మరమ్మతులు చేయాల్సిందిగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన అవసరం ఉందని అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రజలు అవసరమైతే కాలినడకన మాత్రమే వెళ్లాలని, బ్రిడ్జిపై ఎలాంటి వాహనాలు నడవవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పరమేష్ యాదవ్, ధర్మరాజు, బండి నరసింహ, రుక్మాంగదర్‌బండారి, ఎంఏ రజాక్, యూసుఫ్‌లు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్**



కొత్తగూడెం, డిసెంబర్ 7 - ప్రభాతవార్త: జిల్లాలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ డిమాండ్ చేశారు. అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామం, అన్నపురెడ్డిపల్లి మండలం కట్టుగూడెం గ్రామాల్లో అకాల వర్షాలకు నష్టపోయిన వరి పంటను, తడిసిన ధాన్యాన్ని స్థానిక బీజేపీ నాయకులతో కలిసి పరిశీలించారు. అకాల వర్షాల వల్ల జిల్లా వ్యాప్తంగా వేలాది ఎకరాల్లో వరి పంట నీట మునిగిందని, రైతులు కల్లాల వదనద నిలువ చేసిన ధాన్యం కూడా తడిసిందని, దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. రైతులను కలిసి మనోధైర్యాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో చింతలచెర్వు శ్రీనివాస్, నల్లమోతు రఘుపతిరావు, జల్లారపు శ్రీనివాస్, నరేంద్రబాబు, పైడిపాటి రవీందర్, జంగా సత్యనారాయణరెడ్డి, భూక్యా రాంపండు, జతంగి కృష్ణ, బాలకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 7 - ప్రభాతవార్త: సైబర్ నేరాలు, పిల్లల అక్రమ రవాణా, అపరిచితులతో విద్యార్థులు మరింత అప్రమత్తంగా ఉండాలని షీటీమ్ ఎస్సై రమాదేవి, ఎహెచ్‌టీయూ ఎస్సై శ్రీనివాసరావులు అన్నారు. స్థానిక పాఠశాలలు, కళాశాలల్లో డీఎస్పీ కృష్ణ, సైబర్ క్రైమ్స్ ఇన్‌స్పెక్టర్ జితేందర్‌ల ఆదేశాల మేరకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులకు రిప్లైలు ఇవ్వవద్దని అన్నారు.

## గుర్తింపు ఎన్నికల్లో బీఎంఎస్‌ను ఆశీర్వదించండి

కొత్తగూడెం, డిసెంబర్ 7 - ప్రభాతవార్త: నూతన ప్రభుత్వం సింగరేణి సంస్థకు, ట్రాన్స్‌కో, జెన్కోల నుంచి రావాల్సిన రూ.26 వేల కోట్ల బకాయిలను చెల్లించాలని, కొత్త బొగ్గుగనుల కేటాయింపులో తగిన చర్యలు తీసుకోవాలని ఏబీకేఎంఎస్ బీఎంఎస్ కార్యదర్శి పి.మాధవ్‌నాయక్ అన్నారు. కార్పొరేట్ ప్రధాన ఆస్పత్రిలో గురువారం బీఎంఎస్ గేట్ మీటింగ్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో జీవీ కృష్ణారెడ్డి, మొగిలిపాక రవి, ఊట్ల గణేష్, టీ.నరేంద్రబాబు, సంగెం చందర్, లట్టి జగన్‌మోహన్, వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, అల్లి ప్రకాష్‌రావు, ఫరీదా సిస్టర్, పుష్పకుమారి పాల్గొన్నారు.

# పంటనష్టంపై సమగ్ర సర్వే చేపట్టాలి

**- నష్టపోయిన రైతులకు పరిహారం**

**అందించాలి: ముత్యాల**




పాల్వంచ రూరల్, డిసెంబర్ 7 - ప్రభాతవార్త: జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పంటలపై సమగ్ర సర్వే నిర్వహించి జరిగిన నష్టంపై ప్రభుత్వానికి నివేదిక అందించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం వ్యవసాయ అధికారులను కోరారు. గురువారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో వర్షాలకు దెబ్బతిన్న మిరప, పత్తి, వరి పొలాలను సీపీఐ ప్రతినిధి బృందం సందర్శించి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఫోన్ ద్వారా వ్యవసాయ అధికారులకు సమస్యను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మిరప, పత్తి వరి పంటలు పూర్తిగా దెబ్బతిని రైతులు నష్టపోయారన్నారు. మరో రెండు రోజులు వర్షాలు కురుస్తాయని, వాతావరణ శాఖ హెచ్చరించడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే నష్టపరిహారం అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, కోటి నాగేశ్వరావు, జకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల సంబురాలు



లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 7 - ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా అనుముల రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రిగా మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నాయకులు బాణసంచా కాల్చి, మిఠాయిలు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పూనెం శ్రీనివాస్, గౌస్ భాయ్, ఆయూబ్ ఖాన్, సర్పంచ్‌లు బండా వెంకటేశ్వర్లు, చింతా రమేష్, తాటి బాలకృష్ణ, నరసింహారావు, కొంపల్లి వీరయ్య, ఉప్పల హేమంత్, జీడి మహేష్, దేవేందర్, కేవీ రెడ్డి, రావు కిరణ్, సూరిబాబు, అంతడుపుల కృష్ణ, షబ్బీర్ భాయ్, ఉబ్బని రాజు, తుంపిరి జ్ఞానిముతనయం తదితరులు పాల్గొన్నారు.

## సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం సందర్భంగా సంబురాలు




పాల్వంచ, డిసెంబర్ 7 - ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యకర్తలు బాణసంచాలు కాల్చారు. రేవంత్‌రెడ్డిని అధిష్టానం ముఖ్యమంత్రిగా ఎంపిక చేయడం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలను గౌరవించడమేనని, అదే విధంగా జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు విశేష కృషి చేసిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావులకు మంత్రి పదవులు దక్కడం జిల్లాకు రానున్న రోజుల్లో అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అయితా గంగాధర్, జలీల్, షేక్ చాంద్‌పాషా, ఖాజామియా, కొర్రాజుల విజయ్, సోమయ్య, రాంబాబు, లక్ష్మీరెడ్డి, సుజాత, రేవంత్ యువసేన అధ్యక్షుడు వానపాకుల రాంబాబు, ఇమ్మానుయేల్, మధు, సూర్యకిరణ్, హుస్సేన్ నాయక్‌లు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్**



చుంచుపల్లి, డిసెంబర్ 7 - ప్రభాతవార్త: అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పార్టీ శ్రేణులతో కలిసి మండల పరిధిలోని మూలుగుగూడెం, అంబేద్కర్ నగర్, రాంపూర్ గ్రామాల్లో పర్యటించి అకాల వర్షాలను నష్టపోయిన పంటలను పరిశీలించారు. ప్రభుత్వ అధికారులు తక్షణమే పంట నష్టపోయిన రైతులను కలిసి వివరాలను తెలుసుకొని నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50 వేలు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు అమర్లపుడి అజయ్, పులిచర్ల వెంకటేశ్వర్లు, వేముల మారేశ్వరరావు, వంగా చెన్నారావు, చిల్లపల్లి వెంకటేశ్వరరావు, దోమందలు శంకర్‌లు పాల్గొన్నారు.

## తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి



జూలూరుపాడు, డిసెంబర్ 7 - ప్రభాతవార్త: మిచౌంగ్ తుఫాన్‌కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథా జూలూరుపాడు మండల కార్యదర్శి బానోత్ ధర్మ డిమాండ్ చేశారు. అకాల వర్షం కారణంగా నష్టపోయిన పంటచేలను గురువారం ఆయన పరిశీలించారు. గత రెండు రోజులుగా అకాల తుఫాన్ కారణంగా మండలంలో వరి, పత్తి, మిరప పంటలు నేలమట్టం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటచేలు చేతికందే సమయంలో తుఫాన్ మూలంగా రైతులు భారీగా నష్టపోయారని అన్నారు. తక్షణమే రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బదావత్ జవహర్‌లాల్, బానోత్ ఈరు, తోటకూరి నరేష్, కొమ్మిన్ని కోటయ్య, బానోత్ లచ్చిరాం, వెంకట్రావ్, బదావత్ సుజాత, బానోత్ చందా, బానోత్ జగదీష్, సునావత్ కుమార్, బదావత్ కల్యాణ్, వాంకుడోత్ బాలాజీ, బానోత్ ధనవంతురావ్, సేవా, పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో అదరగొట్టిన విద్యార్థి



కొత్తగూడెం స్పోర్ట్స్, డిసెంబర్ 7 - ప్రభాతవార్త: రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో నవభారత్ స్కూల్ విద్యార్థి మాన్విక్ ప్రతిభ కనపర్చాడని ప్రిన్సిపాల్, కోచ్‌లు తెలిపారు. హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీ స్విమ్మింగ్ పూల్‌లో జరిగిన తెలంగాణ సబ్ జూనియర్ వింటర్ స్విమ్మింగ్ పోటీల్లో కొత్తగూడెం బూడిదగడ్డకు చెందిన గంట మాన్విక్ నవభారత్ స్కూల్‌లో 4వ తరగతి చదువుతున్నాడు. 50 మీటర్ల బటర్‌ఫ్లై విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎంవీ శ్రీనివాసరెడ్డి, జిల్లా అసోసియేషన్ సెక్రటరీ హనుమంతరాజ్, కోచ్‌లు శామ్యూల్, రాంబాబు, సామంత్, సంధ్యలు అభినందించారు.

## దేవునిపల్లి జాతర హుండీ ఆదాయం రూ.15,52,935

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పరిధి దేవునిపల్లి గ్రామంలోని దేవునిపల్లి లక్ష్మినర్సింహ స్వామి జాతర సందర్భంగా హుండీ ఆదాయం 15,52,935 రూపాయలు వచ్చినట్లు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో టికెట్ల ద్వారా 2,17,684 రూపాయలు, వేలం ద్వారా 6,78,750 రూపాయలు, హుండీల ద్వారా 6,56,501 రూపాయలు, మొత్తం 15,52,935 రూపాయల ఆదాయం, అదేవిధంగా 300 మిల్లీ గ్రాము మిశ్రమ బంగారం, 310 గ్రాముల మిశ్రమ వెండి వచ్చినట్లు తెలిపారు. నవంబర్ 24వ తేదీన మొదలు కొని డిసెంబర్ 3 వరకు 11 రోజుల పాటు జరిగిన ఈ మహాజాతరలో తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు వచ్చినట్లు తెలిపారు. ఆదాయ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఈవో శంకర్, చైర్మన్ రావిశెట్టి కొమురయ్య, ధర్మకర్తలు తిరుపతి, గుర్రం సుజాత, సర్పంచ్ రావిశెట్టి కిషన్, ఎంపిటిసి పందిల్ల లక్ష్మణ్, రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఎఐటియుసిని అధిక మెజారిటీతో గెలిపించాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ కార్మికుల వెన్నంటే ఉండే ఎఐటియుసి యూనియన్‌ను అందరూ ఆదరించి గుర్తింపు సంఘం ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ కోరారు. సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సింగరేణిలో నూతన ఓపెన్ కాస్టులలో ఓబితోపాటు బొగ్గు తీసే పనులలో కాంట్రాక్టు కార్మికులను వాడటాన్ని తప్పుపడుతూ, పర్మినెంట్ కార్మికులతో బొగ్గు తీసేలా కృషి చేస్తామని, క్లరికల్, మైనింగ్, ట్రేడ్స్ మెన్‌లకు మెరుగైన క్యాడర్ స్కీం ఏర్పాటు చేయిస్తామని, కంపెనీ స్కూల్స్‌లలో సిబిఎస్‌ఇ సిస్టం అమలు చేయించి, మెరుగైన వైద్యం అందేలా కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎల్.ప్రకాష్, కె.రాజారత్నం, బి.అన్నారావు, ఎస్.కిరణ్‌కుమార్, సిహెచ్.మహేందర్ తదితరులున్నారు.

## అయ్యప్ప విరిని ప్రారంభించిన ఎమ్మెల్యే సతీమణి పావని

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రినగర్ ఆంజనేయ స్వామి దేవాలయంలో పూసాల మాజీ సర్పంచ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి పద్మ మహేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా, గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సతీమణి పావని ముఖ్య అతిథిగా హాజరై అయ్యప్ప స్వాముల విరిని, నిత్యాన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పండితుడు రమేష్ శర్మ, ఎమ్మెల్యే సతీమని పావనిచే ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు పావని అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు మిట్టపల్లి మురళీ, మాటేటి శ్రీనివాస్, కాంగ్రెస్ మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య, ముస్తాల రవీందర్, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసిని ఆదరించి, ఆశీర్వదించాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణిలో ఈ సారి జరుగనున్న గుర్తింపు ఎన్నికల్లో ఐఎన్‌టియుసిని ఆదరించి, ఆశీర్వదించాలని యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కోరారు. సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని ఓసిపి 3లో ఆర్జీ 2 ఏరియా ఉపాధ్యక్షులు కొత్త సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కార్మికుల వెన్నంటే ఉండి, నిత్యం కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం పని చేసే ఏకైక సంఘం ఐఎన్‌టియుసి అన్నారు. అనంతరం యూనియన్‌లో చేరిన కర్క మల్లయ్య, మేకల స్వామి, రాగిశెట్టి వెంకన్నతోపాటు యూనియన్‌లో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, నాయకులు అక్బర్ అలీ, అక్రం, క్రిష్ణ, సంపత్ రెడ్డి, ప్రభాకర్, మార్కండేయ, సత్యనారాయణ, ఆకుల రాజయ్య తదితరులున్నారు.

## జీవితం జీవించటానికి ఆత్మహత్యలు వద్దు

**- సైకాలజిస్ట్ డాక్టర్ పరికిపండ్ల అశోక్**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



జీవితం జీవించడానికే ఆత్మహత్యలకు పాల్పడవద్దని, కష్టాలు ఎదురైనప్పుడు ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలని, ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్, సైకాలజిస్ట్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ పేర్కొన్నారు. గురువారం సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామ పంచాయతీ ఆవరణలో ఆరోగ్య మిత్ర, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ ఏరుగొండ రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆత్మహత్యలపై జరిగిన అవగాహన సదస్సులో డాక్టర్ అశోక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆత్మహత్య ప్రయత్నం చేసుకునే వ్యక్తుల పట్ల, సమాజం స్వాంతన చేకూర్చి మానసిక ధైర్యాన్ని నింపాలని, తనకి ఎవరూ లేరనే అగాధాన్ని పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలని, కష్టాల్లో ఉన్న వ్యక్తికి తనకు ఉన్న అన్ని దారులు మూసుకుపోయినప్పుడు, ఆత్మహత్య ప్రయత్నం అనే దారి తెరుచుకుంటుందని, ఆ ప్రమాదకర క్షణంలో మేమున్నామంటూ భరోసానిస్తే బయటపడుతారని తెలిపారు. గత పది సంవత్సరాలుగా ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తూ ఇప్పటి వరకు 28 మందిని కాపాడి, అఖండమైన సంతృప్తితో ముందుకు సాగుతున్నామని తెలిపారు. అనంతరం పాల్గొన్న వారిచే ఎన్నికల కష్టాలు వచ్చినా ఎదురిస్తామని, ఆత్మహత్యలు చేసుకోబోమని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ, అరుణ, నారాయణ, బూర్ల ధనుంజయ్, పంచాయతీ సెక్రటరీ సతీష్, వార్డు మెంబర్లు కుమార్, తిరుపతి, కనకయ్యలతోపాటు కిషన్, రాములు, అనిల్, నాగమణి, శుభ, భాస్కర్, రంగయ్య తదితరులున్నారు.

## కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుపొంది రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా, పెద్దపల్లి ఎమ్మెల్యేగా చింతకుంట విజయ రమణా రావు భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపొందిన సందర్భాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గురువారం సంబురాలు జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తా వద్ద టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసుకొని సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస పార్టీ రాష్ట్ర ఓబిసి ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సెలర్ బూతగడ్డ సంపత్, ఈర్ల



స్వరూప, టి.సుభాష్ రావు, కొమరిశెట్టి శ్రీకాంత్, సర్వర్ పాషా, కొలిపాక శోభ, సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్, బొడ్డుపల్లి తిరుపతి, నదీమ్, గులాం ఖాజా పాషా, కీర్తి రాజయ్య, గజ్జల కనకయ్య, బీమజ్ సురేందర్, బొంకూరి నర్సయ్య, గుడికందుల శ్రీనివాస్, గంగుల వెంకటేశం తదితరులున్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

లయన్స్ క్లబ్ విజన్ కేర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ విజన్ కేర్ ఆక్టివిటీస్ డిస్ట్రిక్ట్ కమిటీ చైర్మన్ లయన్ పూదరి దత్తా గౌడ్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని లయన్స్ విజన్ సెంటర్ సవేరా ఆప్టికల్స్‌లో లయన్స్ క్లబ్ విజన్ కేర్ ఆధ్వర్యంలో నేత్ర వైద్య సహాయకులు లయన్ అబ్దుల్ వాసే సహకారంతో ప్రతి గురువారం అత్యాధునిక పరికరలతో ఉచితంగా కంటి



పరీక్షలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని, కంటిలో శుక్లాలు ఉన్న వారికి ఉచిత కంటి శస్రస్త చికిత్సలు, రేకుర్తి కంటి ఆసుపత్రి కరీంనగర్‌లో వైస్ చైర్మన్ లయన్స్ చిదురు సురేష్ సహకారంతో నిర్వహిస్తున్నామని, వారికి ఉచిత రవాణా, భోజన వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు పెద్దపల్లి జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి 478 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించామని, ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగంచేసుకోవాలని సూచించారు.

## తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా శ్రీధర్‌బాబు

మంథని-ప్రభాతవార్త



ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంథని నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఐదవ సారి ఎన్నికైన దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు కు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్థిక శాఖను కేటాయించారు. గురువారం జరిగిన మంత్రివర్గ విస్తరణలో భాగంగా సీనియర్ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు ప్రతిష్టాత్మకమైన ఆర్థిక శాఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేటాయించారు. కీలకమైన తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖను శ్రీధర్‌బాబు కు కేటాయించడం పట్ల పలువూరు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ గౌడ్ కు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖను కేటాయించడం పట్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా కరీంనగర్ జిల్లా నుండి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ గౌడ్ కు రాష్ట్ర మంత్రి వర్గంలో స్థానం దక్కుతోందని వార్త పత్రిక ముందే తెలిపిన విషయం తెలిసిందే.

# ఆడపిల్లలను గౌరవించడం మన సాంప్రదాయం

మరిపెడ,డిసెంబర్7,ప్రభాతవార్త

ఆడపిల్లలను ప్రతి ఒక్కరు గౌరవించాలని అది మన దేశ సాంప్రదాయమని జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ నలమాస అరుణ అన్నారు. గురువారం మండలంలోని వీరారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బజావో-బేటి పడావో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు గుడ్‌టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించా మన్నారు. అమ్మాయిలకు రక్షణ కరువైందని వారిపట్ల లింగ వివక్షత చూపుతున్నారని అన్నారు. అమ్మాయిలను అబ్బాయిలతో సమానంగా చూడాలని, ముందుగా తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల వివక్ష చూపకూడదన్నారు. బాల్య వివాహాలు, పిల్లల అక్రమ రవాణా లాంటి




సంఘటనలు జరిగితే హెల్ప్‌లైన్ నెంబర్లు 1098, 181, 100, 1930 లకు సమాచారం అందించాలన్నారు. అనంతరం ఎనిమియా పిల్లలకు పోషకాహార ఫలహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాత్కాలిక ప్రధానోపాధ్యా యుడు వెంకన్న, ఉపాధ్యాయబృందం, అంగన్వాడీ టీచర్ కవిత, విద్యార్థులు, సాధికారత కేంద్రం సిబ్బంది సంధ్యారాణి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యావిధానాన్ని పటిష్టంగా అమలు చేయాలి



మహబూబాబాద్‌రూరల్,డిసెంబర్7,ప్రభాతవార్త

నూతన విద్యావిధానాన్ని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధిస్తూ పాఠశాలల్లో పటిష్టంగా అమలు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. గురువారం మండలంలోని పర్వతగిరి ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు ఉన్నతి యాప్ ద్వారా ప్రశ్నలు వేస్తూ సమాధానాలను రాబట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బేస్‌లైన్ ఆధారంగా స్లో లెర్నర్స్‌ను గుర్తించి వారికి ప్రత్యేక ప్రణాళిక ద్వారా బోధించాలన్నారు. విద్యార్థులను మూడు గ్రూపులుగా విభజించాలని ఒకటి పర్ఫార్మర్స్, రెండు పియర్ గ్రూప్స్, మూడు టీచర్స్ హెల్ప్ గ్రూపులుగా విభజించాలన్నారు. టీచర్ డైరీలు తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే ఆదేశాలను ప్రతి ఒక్కరు తప్పకుండా పాటించాలని ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని కోరారు. ఆయన వెంట ఎంఈవో ఆజాద్‌చంద్రశేకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎఫ్ఎసి జిల్లా అధికారి మండుల శ్రీరాములు, రిసోర్స్ పర్సన్ పి.నాగముని తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారంతో మానుకోటలో సంబరాలు

మహబూబాబాద్‌నెహ్రుసెంటర్,డిసెంబర్7,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసినందున గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, జాతీయ బిసి సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి శతన్‌రామరాజు ఎమ్మెల్యే మురళినాయక్ తల్లిదండ్రులతో కేక్‌కట్‌చేయించి సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో గత దశాబ్దకాలంగా ప్రజా హక్కుల విధ్వంసం జరిగిందన్నారు. ప్రజాకంఠక ప్రభుత్వాన్ని పాతరేసి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం రాష్ట్రానికి శుభసూచకం అన్నారు. ఐదుకోట్ల ప్రజల ఆశీర్వాదం రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం ఇందిరమ్మ రాజ్యానికి పునాది అన్నారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ బానోత్ హరిసింగ్, చెక్రు, మైనార్టీ నాయకులు జహిరుద్దీన్, పట్టణ అధ్యక్షుడు మహమూద్, తిరుపతిరెడ్డి, ఖాజా, వీరన్న, క్రాంతి, శ్రీహరి, సత్యం, కిషన్, లాలయ్య, రాము, గాంధీ, అవేత్‌పటేల్, తోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## కార్యకర్తలే కాంగ్రెస్‌పార్టీకి అండ



మరిపెడ,డిసెంబర్7,ప్రభాతవార్త

కాంగ్రెస్‌పార్టీకి కార్యకర్తలే కొండంత అండ అని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్ అన్నారు. గురువారం రేవంత్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినందున మున్సిపాలిటి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించి బాణాసంచా పేల్చి కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను కంటికిరెప్పలా కాపాడుకుంటా మన్నారు. కార్యకర్తలందరు కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి కృషిచేయాల న్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అఫ్జల్, ఉపేందర్, లక్ష్మినారాయణ, అజీజ్‌పాషా, వేణు తదితరులు పాల్గొన్నారు.

## నవీన్‌రావు వీడ్కోలు అభినందన సభ



మహబూబాబాద్,డిసెంబర్7,ప్రభాతవార్త

మహబూబాబాద్ గ్రంథాలయ చైర్మన్ పదవికి రాజీనామా చేసిన గుడిపూడి నవీన్‌రావుకు గురువారం జిల్లా గ్రంథాలయంలో వీడ్కోలు సమావేశాన్ని పాలకమండలి సభ్యులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి తూర్పాటి శ్రీలత మాట్లాడుతూ నవీన్‌రావు జిల్లా గ్రంథాలయ అభివృద్ధికి చేసిన సేవలు సువర్ణ అక్షరాలతో లిఖించదగినదని ఇది చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ప్రజల కోసం మమేకమై పనిచేసే నాయకులను చరిత్ర ఎప్పటికీ మర్చిపోదని అన్నారు. అనంతరం పాలకమండలి సభ్యులు నవీన్‌రావును ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ది సైదులు, నిమ్మల శ్రీనివాస్, బజ్జూరి ఉమ, పిచ్చిరెడ్డి, లైబ్రేరియన్ రవి, వీరేందర్, విజయ్, అభిషేక్, రుద్రారపు వీరేందర్, శంకర్‌నాయక్, నరేష్, శ్రీకాంత్, రమేష్, భూలక్ష్మి, గౌస్, ఉపేందర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు పార్టి ఎల్లవేళలా అండగా నిలుస్తుంది

గార్ల, డిసెంబర్7 (ప్రభాతవార్త):

బిఆర్ఎస్ పార్టి గెలుపుకోసం ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఎంతో కృషి చేశారని బిఆర్ఎస్ పార్టి ఎల్లవేళలా అండగా నిలుస్తుందని అధైర్యపడవద్దని ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియానాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో ఆమే మాట్లాడుతు నియోజకవర్గంలో పార్టి గెలుపుకోసం ఆహర్నిషలు కృషి చేశారని ఎన్నికలలో గెలుపు ఓటమిలు సహజమని అన్నారు. మీకు అన్ని వేళలా అందుబాటులో ఉంటామని, ఎన్నికల్లో పనిచేసిన మండలంలోని ప్రజాప్రతినిథులు, మండల నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు ఆమే కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యుడిగా విజయం సాధించిన కోరం కనకయ్యకు ఈసందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆంగోత్ బిందు, మండల బిఆర్ఎస్



పార్టి మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు శీలంశెట్టి రమేష్, బాలాజీతండా పంచాయితీ సర్పంచ్ రత్నావత్ శంకర్, పట్టణ అధ్యక్షులు గాజులు గణేష్, మండల ఉపాధ్యక్షులు బుడిగ మురళి, ఆత్మకమిటి జిల్లా సభ్యులు మందనపు భాస్కర్‌రావు, వేటవేంకటేశ్వర స్వామి ఆలయకమిటి చైర్మన్ బాణోత్ అమర్‌చంద్, మండల యూత్‌అధ్యక్షులు కట్టారమేష్, మండల నాయకులు కోట ఉత్తరయ్య, మోడెం కొమరయ్య, గద్దపాటి నరసింహ, రెడ్డిమల్ల ఉమేష్, బీరవెల్లి లక్ష్మారెడ్డి, వంగూరి అనిల్, సంగిశెట్టి ప్రభాకర్, శ్రీరాం విజయ్‌కుమార్, కళ్యాణ్, డిజేశ్రీను, గుగులోత్ వెంకటేష్, సోషల్‌మీడియా ప్రతినిధులు వల్లపుదాసు వెంకటేశ్వర్లు, సిరిమర్తి చంద్రశేఖర్, కార్యకర్తలు, తదితరులున్నారు.

## బీర్ల ఐలయ్యకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

ఆలేరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త:



ఆలేరు ఎమ్మెల్యేగా ఎన్నికైన బీర్ల ఐలయ్యకు నేటి మంత్రి మండలిలో స్తానం కల్పించాలని ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. గురువారం ఓ ప్రకటనలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు న్యాయం చేసేందుకు కృసి చేయనున్నదని, అందులో బాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని కులాలకు ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో బీసీ వర్గానికి చెందిన బీర్ల ఐలయ్యకు మంత్రికు అవకాశం కల్పించాలని అన్నారు. గత పది ఏళ్లుగా ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి నోచుకోలేదని, ఈ ప్రాంతం అన్ని రంగాలలో అభివృద్ధి కావాలంటే బీర్ల ఐలయ్యకు అవకాశం కల్పించాలని, ఆలేరు నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## పురుగుల మందు తాగి వివాహిత మృతి

గుర్రంపోడ్, డిసెంబర్ 7, ప్రభాతవార్త:



పురుగుల మందు తాగి వివాహిత మృతి చెందిన సంఘటన మండలంలోని తానేపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ బి. శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం నాంపల్లి మండల కేంద్రానికి చెందిన కొత్తగోర్ల యాదమ్మ (40)కు మండలంలోని తానేపల్లి గ్రామానికి చెందిన బొమ్ము ధనయ్యతో 24 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ఇటీవల కాలంలో వ్యవసాయానికి అప్పులు చేయడంతో ఆర్థిక ఇబ్బందులతో బుధవారం సాయంత్రం వ్యవసాయ భూమి వద్ద పురుగుల మందు పడివుంది. వ్యవసాయ భూమి వద్దకు వెళ్లిన భర్త ధనయ్య చూసి 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసి నల్లగొండ ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్ళగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. మృతురాలికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. తమ కుమార్తె మరణంపై మాకు ఎలాంటి అనుమానం లేదని మృతురాలి తండ్రి కొత్తగోళ్ళ మీనయ్య ఫిటిషన్‌లో పేర్కొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి: తహశీల్దార్ షేక్ జమీరోద్దిన్

మాడ్గులపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:



మాడ్గులపల్లి మండలం పాములపాడు, చిరుమర్తి, ఆగామోత్కూర్ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహశీల్దార్ షేక్ జమీరొద్దిన్ సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యం, నిల్వ ఉన్న ధాన్యం తదితర వివరాలను ఐకెపి సిబ్బందిని అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటవెంటనే కాంటాలు వేసి ఎప్పటికప్పుడు మిల్లులకు ఎగుమతి చేయాలని కోరారు. వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి కాంటాలు వేసి మిల్లులకు తరలించారని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఏపిఎం షేక్ నిజామోద్దీన్, మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ అక్తర్‌ఆలీ, సిసి నాగయ్యతో పాటు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న గాజుల సుకన్య

నకిరేకల్, డిసెంబర్ 7, ప్రభాతవార్త

రాష్ట్ర రాజధాని హైద్రాబాద్‌లోని లాల్‌బహుదూర్ స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్‌రెడ్డి, మరియు క్యాబినెట్ మంత్రిగా కోమటిరెడ్డి వెంకట్‌రెడిగార్ల మంత్రి వర్గ ప్రమాణస్వీకారం కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, నకిరేకల్ పట్టణ 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి సారధ్యంలో తెలంగాణ ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. ఇందిరమ్మ రాజ్యంతోనే ప్రజల కలలు సాకారం కానున్నాయన్నారు.

# తెలంగాణ రాష్ట్ర హోం శాఖ మంత్రిగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

– హర్షం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 7

ప్రభాతవార్త



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగించి అధికారంలోకి రావడానికి కావలసిన పూర్తి మెజార్టీ సాధించడ ం, అలాగే హుజూర్‌నగర్ నుంచి మాజీ టిపిసిసి అధ్యక్షులు, మాజీ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి 44,888 ఓట్ల మెజార్టీతో విజయం సాధించడం కాంగ్రెస్‌పార్టీ నాయ కుల్లో, అభిమానుల్లో హర్షం వ్యక్తం అవుతుంది. 6సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపిగా విజయం సాధించి ఓటమి ఎరుగని నేతగా హుజూర్‌నగర్, కోదాడ ప్రాంతాల అభివృద్ధికోసం కృషి చేసిన వ్యక్తిగా ఈ ప్రాంత ప్రజల్లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై అభిమానులు, నాయకులలో ఎనలేని ప్రేమ, అభిమానం ఉన్నాయి. అంతేగాకుండా గురువారం హైద్రాబాద్‌లోని ఎల్.బి.స్టేడియంలో రాష్ట్ర గవర్నర్ తమిళసై ముఖ్యమం త్రిగా రేవంత్ రెడ్డితోపాటు 11మంది మం త్రులతో పాటు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని హోం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. దీంతో ఈ ప్రాంత కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, ప్రజల అభిమానాలకు అంతులేకుండా పోయింది. ఉత్తమ్‌కుమార్ రెడ్డిని మంత్రిగా కాంగ్రెస్ అధిష్టానం నియమించడంతో జిల్లాలోనే హుజూర్ నగర్, కోదాడ ప్రాంతాలుఇంకా అభివృద్ధిలో దూసుకు పోతాయని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గురువారం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హోం మంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బాణసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో కోల్పోయిన అభివృద్ధి, పెండింగ్ పనులు పూర్తవుతాయని ఈప్రాంత నాయకులు భావిస్తున్నారు. హర్షం వ్యక్తం చేసిన నాయకుల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్‌ముఖ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయకులు ఎరగాని నాగన్న, అల్లం ప్రభాకర్‌రెడ్డి, సాముల శివారెడ్డి, ఎంపిపి గూడెపు శ్రీనివాస్, ఆదెర్లశ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి ముడెం గోపిరెడ్డి, ఎండి.నిజాముద్దీన్, ఈడ్పుగంటి సుబ్బారావు, దొంగరి వెంకటేశ్వర్లు, కుందూరు శ్రీనివాసరెడ్డి, రెక్కల ఆదినారాయణ రెడ్డి గల్లా వెంకటేశ్వర్లు, ఎస్‌కె.సైదామే స్త్రీ, అజీజ్‌పాషా, కౌన్సిలర్లు కస్తాల శ్రావణ్‌కుమార్, కోతి సంపత్ రెడ్డి, వేముల వరలక్ష్మి నాగరాజు, వెలిదండ సరిత వీరారెడ్డి, కారింగుల విజయ వెంకటేశ్వర్లు, అమరబోయిన సతీష్, వీర ల్లపాటి గాయత్రి భాస్కర్, ఎడ్ల విజయ్, కడియాల రామకృష్ణ, కోలపూడి యోహాన్, సుంకరి శివరాం యాదవ్, కుక్కడపు మహేష్, వెంకటరాజు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# స్త్రీ శిశు సంక్షేమంపై అంగన్‌వాడీలు దృష్టిసారించాలి

–జిల్లా స్త్రీ, శిశుసంక్షేమ అధికారిణి కృష్ణవేణి

మిర్యాలగూడ, డిసెంబర్ 7 ప్రభాతవార్త



స్త్రీశిశు సంక్షేమంపై అంగన్‌వాడీలు దృష్టిసారించాలని జిల్లా సంక్షేమశాఖ అధికారి కృష్ణవేణి అన్నారు. గురువారం పట్టణంలోని వాసవీభవన్లో సిడిపిఓ మమత అధ్వర్యంలో మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని నిర్వహించిన టీచర్స్ సమావేశంలో అమె పాల్గొని మాట్లాడుతూ మహిళా సాధికారతలో భాగంగా గర్భిణీలు లింగనిర్ధారణ పరీక్షలు, భ్రూణ హత్యలకు పాల్పడకుండా అవగాహన కల్పించాలన్నారు. బాలికల లింగ నిష్పత్తి పెరుగుదలకు ప్రోత్సాహించాలని కోరారు. బాలికలపై అఘాయిత్యాల నివారణ, తల్లిదండ్రులు లేని పిల్లలను కేజిబిలు లేదా బాలసాధనంలో చేర్పించాలని కోరారు. మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత మాట్లాడుతూ బాల్య వివాహాల నివారణ, హెల్ప్‌లైన్ నెంబర్‌ల గురించి మహిళలకు తెలియపర్చాలన్నారు. కిశోర బాలికలకు, గర్భిణీలకు, బాలింతలకు అందే ప్రయోజనాల గురించి విస్తృత ప్రచారం చేయాలన్నారు. మహిళ రక్షణ చర్యలపై అవగాహన కల్పించలన్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌ఈడబ్ల్యూ సునిత, పోషణ్ అభియాన్ జిల్లా కో–ఆర్డినేటర్ సతీష్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు రేవతి, లీలాకుమారి, మాధవి, రాధిక, నజీమా, పద్మ, సుశీల, జ్యోతి, సైదమ్మ, కవిత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

మోతె, డిసెంబర్ 7, ప్రభాతవార్త:



అకాల వర్షానికి దెబ్బతిన్న పత్తి, మిరప, పొలాలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి మండలంలోని నామవరం, రాఘవపురం స్టేజి, కరక్కాయలగూడెం, అన్నారిగూడెం, రావికుంట తండా, నరసింహాసురం తదితర గ్రామాల్లో వివిధ గ్రామాల్లో బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ పంట నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందని, తడిసిన ధాన్యాన్ని రంగు మారిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు అధైర్య పడవద్దని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య, మామిడి వెంకటేశ్వర్లు, తుమ్మేటి అశోక్‌రెడ్డి, కొండూరు సత్యం, కటికం శ్రీను, నల్లు కరుణాకర్‌రెడ్డి, మెదరమెట్ల వెంకటనారాయణ, సీత శ్రీనివాస్, అంకిరెడ్డి, శ్రీనివాస్, అర్వపల్లి గణేస్ తదితరులు పాల్గొన్నారు.

## దైవ చింతనతో మానసిక ప్రశాంతత

ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి

పెన్‌పహాడ్, డిసెంబర్ 7, ప్రభాతవార్త:

దైవచింతతోనే మానసిక ప్రశాంతత చేకూరతుందని, సీతా రామ చంద్రస్వామి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మాచారం గ్రామంలో నూతనంగా నిర్మితమైన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ 16 రోజుల పండుగ వేడుకలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించాలి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులు ఇబ్బంది కరమైనప్పటికి రాబోయే కాలం అంతా మంచే జరుగుతుందన్న ఆశావాద దృక్పథం అలవడుతుందని దాంతో, చేసే పనిపై శ్రద్ద మరింత పెరుగుతుందని ఆధ్యాత్మిక చింతనకు వయసుతో మతంతో సంబంధం లేదన్నారు. ఏ వయసువారైనా ఏ మతం వారైనా నిక్షేపంగా వారి ఆచారాలకు అనుగుణంగా దైవ్యధ్యానాన్ని చేసుకోవచ్చుని తెలిపారు. అంతేగాని ఆద్మాత్మిక చింతనని కేవలం వృద్దులకు పరిమితం చేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జెడ్‌పీటీసీ మామిడి అనిత అంజయ్య, మండలాధ్యక్షులు దొంగరి యుగేందర్, బొబ్బయ్య, బిట్టు నాగేశ్వరరావు, చీదేళ్ల ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# పూజారి కూతురు వైద్యం కోసం సాయం

**గూడూరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

అనారోగ్యంతో భాధపడుతున్న గూడూరు శివాలయ పూజారి సతీష్‌పాండే కూతురు శ్రీజ వైద్య ఖర్చుల కోసం గూడూరుకు చెందిన సేవికాసమితి ఆధ్వర్యంలో తమ వంతు ఆర్థికసాయమందించారు. శ్రీజ తన వ్యాధి బారి నుండి కోలుకోవడానికి ఖరీదైన వైద్యం అవసరమైన నేపథ్యంలో ఇటీవల కార్తీక పౌర్ణమి రోజు శివాలంయలో నిర్వహించిన కార్తీక దీపోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఈ విషయం వెల్లడించి భక్తులు తమ వంతు సాయమందించి పూజారి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈమేరకు శ్రీజ వైద్యం కోసం సాయమందించేందుకు పలువురు ముందుకొస్తున్న క్రమంలో సేవికా సమితి సభ్యులు కూడా తమ వంతు సాయంగా



రూ.7510లు గురువారం పూజారి కుటుంబానికి అందజేసారు. ఈ కార్యక్రమంలో సేవికా సమితి సభ్యులు పింగిలి స్వరూపరాణితో పాటు పావని, శ్రీలక్ష్మి, సరస్వతి, ప్రసూన, పద్మ, సునిత, శ్రీలత, మమత, పద్మ పాల్గొన్నారు.

# సింగరేణి ఉద్యోగుల సంక్షేమానికి బీజేపీ భరోసా

**ఆదాయపు పన్ను ప్రకటనతో గని కార్మికుల హర్షం**

**బిఎంఎస్ బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్**

**భూపాలపల్లి, డిసెంబర్07, ప్రభాతవార్త**



కేంద్రంలో అధికారంలో కొనసాగుతున్న బీజేపీ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు ఇచ్చిన భరోసాతో ఎంతో సంతోషంగా ఉన్నారని, ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు ఇస్తామని కేంద్ర మంత్రి అమిత్‌షా ఇచ్చిన హామీతో హర్షం వక్తం చేస్తున్నారని బిఎంఎస్ భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణంలోని బిఎంఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం ప్రధానమంత్రి అనేకమైన ప్రకటనలు చేసినందున తెలంగాణలో ఈనెల 27న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో బిఎంఎస్‌కు బ్రహ్మారధం పట్టడం కోసం ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. ఇందులో ప్రధానంగా తెలంగాణలోని సింగరేణి పరిశ్రమను ప్రవేటీకరించకుండా కట్టుబడి ఉన్నామని, ఈ విషయంలో తెలంగాణ ప్రజలకు బలమైన హామీ ఇవ్వటం జరిగిందని అన్నారు. సింగరేణి కార్మికులకు ఆర్థికంగా ఇబ్బందిగా మారిన ఆదాయపు పన్ను రియంబర్స్‌మెంట్ ఇస్తామని, కార్మికులకు గుదిబండగా మారిన ఈ విధానం ద్వారా కార్మికుల వేతనం నుండి ఒక్క పైసా చెల్లించకుండా చూస్తామని ప్రకటించినందున సంతోషంతో ఉన్నారని అన్నారు. సింగరేణి కార్మికుల పించన్ల సమస్య పరిష్కారం కోసం, సవరణల కోసం నిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తామని, సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల కోసం ఒక యూనివర్సిటీ, సూపర్ స్పెషాలిటి ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వటం జరిగిందని వెల్లడిం చారు. సింగరేణి కాలరీస్‌లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను కోలిండియా మాదిరిగా పెంచటం కోసం చర్యలు తీసుకుంటామని, సమాన పనికి సమాన వేతనం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని ప్రకటించారని తెలిపారు. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లో గల బొగ్గు బ్లాకుల వేలంలో సింగరేణి బొగ్గు మంత్రిత్వ శాఖ నిర్వహించే వేలం ప్రక్రియలో చురుగ్గా పాల్గొంటామని ప్రకటించారని వెల్లడించారు. అంతే కాకుండా తెలంగాణలోని సింగరేణిలో 9 ఏళ్లలో జరిగిన ఆర్థిక నిధుల దుర్వినియోగం విషయంలో ఆడిట్ చేపట్టి శ్వేతపత్రం విడుదల చేస్తామని, అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇందుకోసం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తామని మోడీ హామీ ఇవ్వటం జరిగిందన్నారు. తెలంగాణ యువతకు న్యాయం చేయటం కోసం 2014 నుండి జరిగిన అన్ని నియామకాలపై సీబీఐ విచారణ చేపట్టి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని ప్రకటించారన్నారు. సింగరేణికి బకాయి పడిన తెలంగాణ ప్రభుత్వ అనుబంధ సంస్థలైన టిఎస్ జెన్‌కో, ట్రాన్స్‌కో నుండి రావల్సిన 25 వేల కోట్ల రూపాయలను చెల్లించే విధంగా చర్యలు తీసుకోని సింగరేణిని ఆర్థికంగా ముందుకు తీసుకు పోతామని ప్రధానమంత్రి సింగరేణి కార్మికుల కుటుంబాలకు హామీ ఇవ్వటం జరిగినందున ఈ ఎన్నికల్లో బీఎంఎస్ కాగడా గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అప్పాని శ్రీనివాస్ వివరించారు. ఈ సమావేశంలో బ్రాంచీ కార్యదర్శి వి సుజేందర్, నాయకులు ఒరం లక్ష్మన్, అల్లం శ్రీనివాస్, కే భాస్కర్, అన్నం శ్రీనివాస్, మల్లారెడ్డి, పని రమేష్, కొత్తూరి మల్లేష్, సమ్మయ్య, రాజు, సాగర్, అటుకుల రాజిరెడ్డి, తాండ్ర మొగిలి, సదానందం, సాంబయ్య, కెక్కెర్ల కార్తీక్, పాండ్రాల మల్లేష్, పునీత్, ప్రవీణ్, బ్రహ్మాచారి, ఎండి యూసుఫ్, కదారి శంకర్, డి మల్లేష్, అడప రాజు పాల్గొన్నారు.

## కోదండరాంకు సముచితస్థానం కల్పించాలి

**కేసముద్రం, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

తెలంగాణ జెఎసి చైర్మన్, టిజెఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాంకు నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంలో సముచితస్థానం కల్పించాలని టిజెఎస్ మండల కన్వీనర్ బాణాల నాగరాజు విజ్ఞప్తి చేసారు. కేసముద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర రెండవ సిఎంగా భాధ్యతలు చేపట్టిన రేవంత్‌రెడ్డి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన కొనసాగించాలని కోరారు. తెలంగాణ ఉద్యమానికి సారథ్యం వహించి రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన కోదండరాం రాష్ట్రంలో తాజాగా జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచారని దీనిని విస్మరించకుండా ఆయనకు తగిన ప్రాధాన్యతనివ్వాలని, అదేవిధంగా తెలంగాణ కోసం అహర్నిషలు పోరాడిన ఉద్యమకారులకు, వారి కుటుంబాలకు కూడా తగిన గుర్తింపునివ్వాలని నాగరాజు విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో పలవురు పాల్గొన్నారు.

## తుఫాన్‌వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

**జఫర్‌గడ్, డిసెంబరు 7 ప్రభాతవార్త :**

జఫర్‌గడ్ మిగ్‌జాం తుఫాన్‌వల్ల రాష్ట్రంలో అనేక జిల్లాలో చేతికొచ్చిన పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రాపర్తి సోమయ్య అన్నారు. గురువారం మండలకేంద్రం లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తుఫాన్‌వల్ల దెబ్బతిన్న పంటల నష్టాన్ని అంచనావేసి పరిహారం చెల్లించాలి. మిగ్‌జాం తుఫాన్‌వల్ల రాష్ట్రంలో అనేక జిల్లాల్లో చేతికొచ్చిన పంటలు దెబ్బతిన్నాయి. రైతులు తీవ్రంగా నష్టపోయారని పంటనష్టాన్ని అంచనా వేసి తక్షణం రైతాంగానికి పరిహారం అందించాలని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నట్లు తెలిపారు. ఒకేసారి 18సెంటీమీటర్లకు పైగా వర్షం కురువడంతో చేతికొచ్చిన పంటలు దెబ్బతిన్నాయని, ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్, కరీంనగర్, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వరి, పత్తి, మిర్చి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అదేవిధంగా టమాట, వంగ, బీర, బెండతోటలు కూడా దెబ్బతిన్నాయి. చేతికొచ్చిన పంట దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. కల్లాట్ల ఉన్న వరి తడిసిపోవడంతో మొలకలొచ్చే పరిస్థితి ఏర్పడింది. అదేవిధంగా కల్లాల్లో ఉన్న మిర్చి కూడా తడిసి తీవ్రంగా నష్టం వాటిల్లింది. కోతదశలో ఉన్న వరిపంట కూడా నేలరాలి దెబ్బతిన్నది. రాష్ట్ర ప్రభుత్వం పంటనష్టాన్ని తక్షణం అంచనా వేసి నష్టపోయిన ఆహార పంటలకు ఎకరాకు రూ.20వేలు, వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.40వేలు చెల్లించాలని కోరారు. వర్షాల వల్ల మరణించిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని విజ్ఞప్తిచేశారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## గూడూరులో కాంగ్రెస్ సంబురాలు



**గూడూరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులుగా గురువారం ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో గూడూరులో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. ఈమేరకు హైదరాబాద్‌లో రేవంత్ ప్రమాణ స్వీకార కార్యక్రమం పూర్తి కాగానే ఇక్కడ రోడ్లపైకి చేరుకున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బస్టాండ్ సెంటర్‌లో బాణసంచా పేల్చి నినాదాలు చేసారు. అనంతం ఆ ప్రాంతంలోని వ్యాపార వర్గాల వారికి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు, యూత్‌కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చంటి స్వామిలతో పాటు హెచ్ శివకృష్ణ, అర్రెం వీరస్వామి, ఎండి రసూల్, శ్రీహరి, కుమార్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం సందర్భంగా హైదరాబాద్‌లో మంత్రి కొండ సురేఖను కలిసిన గూడూరు పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మంత్రి సీతక్కను, ఎమ్మెల్యే మురళీనాయక్‌ను కూడా ఇక్కడి నాయకులు పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన ప్రభుత్వంకు పెన్షనర్ల సంఘం అభినందన

**భూపాలపల్లి, డిసెంబర్07, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా పెన్షనర్‌ల సంఘం జిల్లా అద్యక్షుడు కట్టా రాంచంద్రమూర్తి, ప్రధాన కార్యదర్శి పగడాల అయిలయ్యలు అభినందనలు తెలుపుతున్నట్లు గురువారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆద్వర్యంలో ఏర్పాటైన ప్రభుత్వం తెలంగాణలోని ప్రజలు, ఉద్యోగులు, పెన్షనర్‌లు, అన్ని వర్గాల ప్రజలు ఆకాంక్షలను తెలిపినందున, అటు దిశగా పయనించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రేస్ ప్రభుత్వంకు తమ సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎల్ రాంనాయక్, గాదం పోచయ్య, అడుప రాజయ్య, టాకుర్ విక్రంసింగ్, పి నారాయణరెడ్డి, బిక్కునూరి లక్ష్మణ్‌రావు, గండేసారి రామన్న తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఎన్నికలపై సమీక్ష

**భూపాలపల్లి, డిసెంబర్07, ప్రభాతవార్త**



సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని చర్యలు, ఏర్పాట్లు చేయాలని భూపాలపల్లి ఏరియా డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం ఆదేశించారు. గురువారం జీఎం కార్యాలయంలో జరిగిన సమీక్షలో ఆయా గనుల వెల్ఫేర్ ఆఫీసర్‌లు, పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లకు చెందిన అధికారులు హాజరయ్యారు. ఈనెల 27న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు జరుగుతున్నందున ఎటువంటి ఆటంకాలు జరగకుండా నిర్వహించుటకు ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ సమీక్షలో డివైపీఎం క్రాంతికుమార్, బి శ్యాంప్రసాద్ పాల్గొన్నారు.

# ఈకేవైసి నమోదు కోసం.. గేట్లను ఎక్కిన మహిళలు

### గ్యాస్ ఏజెన్సీ ఆవరణంలో మహిళా జన సందోహం

### సబ్సిడీ గ్యాస్ వస్తుందో రాదో అని మహిళల ఆందోళన

### నమోదు ప్రక్రియ గడువు పెంచాలని వివిధ సంఘాల నాయకుల డిమాండ్

**నల్లబెల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

భారత పెట్రోలియం కార్పొరేషన్ ఇటీవల వంట గ్యాస్‌కు సంబంధించి ఖాతాదారులు తమ ఆధార్‌కార్డుకు ఈకేవైసి అనుసంధానం చేసుకొవాలని ఈ నెల 31వ తేది వరకు అని గడువు విధించడంతో గత మూడు రోజులుగా నల్లబెల్లి మండల కేంద్రం నుండి ఆయా గ్రామాలు, మండలాలకు సంబందించిన మహిళలు వందల సంఖ్యలో ఏజెన్సీ కార్యాలయాల వద్దకు చేరుకొని జన సందోహంగా మారడం జరిగింది. ఈ నేపథ్యంలో గురువారం మండల కేంద్రంలోని జ్యోతిభారత్‌గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం వద్ద వందల సంఖ్యలో మహిళలు ఇకేవైసి నమోదు కోసం తోపులాడుకున్నారు. కొంత మంది మహిళలు కార్యాలయం గేట్లను ఎక్కి కార్యాలయంలోనికి దూసుకెళ్లారు. మరోపక్క నెట్ సరిగ్గా పనిచేయకపోవడంతో నిధానంగా నమోదు కావడం చేతా సిబ్బంది చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నారు. మరో పక్క ఏజెన్సీ నిర్వాహకులు సమయం చాలా ఉంది. ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు. ఈకేవైసి నమోదుకు సంబందించిన మరిన్ని పరికరాలు రెండు మూడు రోజుల్లో వస్తాయి. దీంతో అందరికి సమస్య తీరుతుందని పేరుకున్నప్పటికి మహిళలు కొత్త ప్రభుత్వం 500 రూపాయలకే గ్యాస్ కనెక్షన్ ఇస్తుందని ఇది నమోదు చేయించుకోకపోయినట్లయితే మాకు వంట గ్యాస్ అందదని పేర్కొంటూ అలాగే గుంపులు




గుంపులుగా కార్యాలయం గేటు ముందు నిలబడి ఒకరినొకరు నెట్టివేసుకున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మహిళలకు సర్దిచెప్పినప్పటికి శాంతించక పోవడంతో కాసేపు ఘర్షణ వాతావరణానికి దారితీసింది. దీంతో మళ్లీ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు పోలీసులు, మహిళలకు సర్దిచెప్పడంతో వాళ్లు శాంతించి వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో కొంత మంది మహిళలు ఏజెన్సీ కార్యాలయ గేట్లను ఎక్కి దూకడంతో ప్రభుత్వ కార్యాలయాలను చుట్టుముట్టే కార్యక్రమం లాగా సంఘటన చోటుచేసుకోవడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది.

**ఈకేవైసి నమోదు గడువు పెంచాలి....**

భారత పెట్రోలియం కార్పొరేషన్ ఇటీవల గ్యాస్ వినియోగదారులకు ఆధార్‌కార్డుతో అనుసంధానం చేస్తూ ఈకేవైసిని నమోదు చేసుకోవాలని ఈ నెల 31వ తేది వరకు గడువు విధించడంతో గ్రామీణ ప్రాంతాలలో ఓ పక్క వ్యవసాయ పనులు, మరో పక్క అకాల వర్షాలతో ఇబ్బంది పడుతున్న రైతులు రైతు కూలీలకు ఇదో సమస్యలా మారిందని ఈకేవైసి నమోదు చేయించుకోని వినియోగదారులకు 500లకు గ్యాస్ సిలెండర్ రాదేమోనని ఆతృత చెంది మహిళలు ఇబ్బందులు పడుతున్నారని దీనిని గమణించి సంబంధిత భారత్ పెట్రోలికం కార్పొరేషన్ అధికారులు, ప్రభుత్వం వెంటనే 2024 మార్చి 31 వరకు ఈకేవైసి నమోదు ప్రక్రియ గడువు పెంచడంతో పాటు ఆయా గ్రామాలలో రేషన్ షాపుల వద్ద ఈకేవైసి నమోదు యంత్రాలను ఏర్పాటు చేసి గ్యాస్ వినియోగదారులకు అందుబాటులో ఉండేవిధంగా చూడాలని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, ఎబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకు అందుబాటులో ఉండేవిధంగా సంబంధిత భారతపెట్రోలియం శాఖా మరిన్ని ఈకేవైసి నమోదు చేసే యంత్రాలను ప్రతి గ్రామంలో గ్రామపంచాయతీ ద్వారా రేషన్ శాపు ద్వాఆ ఏర్పాటు చేసినట్లయితే మహిళలకు గ్యాస్ వినియోగదారులకు ఇబ్బంది ఉండదని దీంతో పాటు గడువు పెంచి నిరంతర ప్రక్రియలా ఈకేవైసి నమోదు కార్యక్రమాన్ని చేపడితే ఈ సమస్య ఉండదని వారు పేర్కొన్నారు. దాదాపు 20, 25 కిలో మీటర్ల గ్రామాల నుండి ఏజెన్సీకి రావాలంటే అదనంగా రవాణా చార్జీలు పడటంతో పాటు తమ పనులను కోల్పోతున్నామని అయినప్పటికి ఒకే రోజు నమోదు కార్యక్రమం జరగక పోవడంతో ఇబ్బంది పడుతున్నామని గ్యాస్ వినియోగదారులు పేర్కొన్నారు. ఈ సమస్యను వెంటనే ప్రభుత్వం పరిష్కరించి గ్రామాలలోనే ఈకేవైసి నమోదు చేయించుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని వినియోగదారులు మహిళలు ప్రభుత్వాన్ని కోరారు.




## మత్తు పదార్థాల వినియోగాన్ని నియంత్రించాలి



**ప్రభాతవార్త- సుబేదారి:**

సమాజ ప్రగతికి అడ్డంకిగా మారుతున్న మత్తు పదార్థాలను వాటి వినియోగాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. గురువారం రోజున హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీకాన్ఫరెన్స్ హాల్లో పిల్లల మద్య మత్తు పదార్థాలు, దుర్వినియోగం, అక్రమ రవాణా నిర్మూలనపై ఉమ్మడి కార్యచరణ ప్రణాళిక(జాయింట్ యాక్షన్ ప్లాన్ ఆఫ్ డ్రగ్స్ అండ్ సబ్ స్టాక్సెస్ అబ్యూస్ ఎమాంగ్ చిల్డ్రన్ అండ్ ఇలిసిట్ ట్రాఫికింగ్)పై మహిళలు, పిల్లలు, దివ్యాంగులు వయో వృద్దులు సంక్షేమ శాఖ సమన్వయంతో జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా రెవిన్యూ అధికారి, నోడల్ అధికారిపై వి.గణేష్ నేతృత్వంలో జిల్లా సంక్షేమ అధికారి మధురిమ సభాధ్యక్షతన జరిగిన సమావేశానికి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం అనేది సమాజానికి ముప్పు అని అన్నారు. ఎంతో భవిష్యత్తు కలిగిన విద్యార్థులు యువత మత్తు పదార్థాలకు అలవాటుపడి భావిజీవితాన్ని నాశనం చేసుకోవద్దని తెలియజేశారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల పరిసరాల ప్రాంతాలపై సంబంధిత శాఖల అధికారులు పర్యవేక్షణ ఉండాలని అన్నారు. విద్యార్థుల ప్రవర్తనపై ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డీపీవో జగదీశ్వర్, డీడబ్ల్యూవో కే.మధురిమ, డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరా, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్. ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సిలను సందర్శించిన డిఎంహెచ్ఓ



**గూడూరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

మండలంలోని అయోధ్యాపురం, తీగలవేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్యాధికారి డాక్టర్ అంబరీష గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి పిహెచ్‌సిల ద్వారా అందుతున్న వైద్య సేవలు, అమలవుతున్న జాతీయ వైద్య కార్యక్రమాలపై సమీక్షించారు. పిహెచ్‌సిల వైద్యాధికారులు యమున, రాంబాబులతో పాటు వారి సిబ్బందికి పలు సూచనలు చేసారు. పిహెచ్‌సిల పరిధిలోని ఉపకేంద్రాల పనితీరుపై నిరంతర పరిశీలన ఉండాలని, ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ఆదేశాలు జారీ చేయాలని వైద్యాధికారులకు సూచించారు. అనంతరం బొల్లెపెల్లిలోని వెల్‌నెస్ సెంటర్‌ను డిఎంహెచ్ఓ పరిశీలించారు. ఆయన వెంట ఎస్‌యుఓ శ్రీనివాస్ ఉన్నారు.

## సాహిత్యంలో సామాజికత ఆవశ్యం

### కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 7 ప్రభాతవార్త :**

సాహిత్యంలో సామాజికత ఆవశ్యం అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ తెలుగు విభాగం హైదరాబాద్ విశ్వజన కళామండలి ఆధ్వర్యంలో తెలుగు విభాగ సెమినార్ హాల్‌లో విభాగ అధిపతి ఆచార్య బన్న ఐలయ్య అధ్యక్షతన నిర్వహిస్తున్న ఒకరోజు సదస్సు డాక్టర్ మాస్టర్జీ సాహిత్యం -సామాజికత లో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సాహిత్యంలోని పాత్రలు సజీవమైనవని, విద్యార్థి తాత్కాలిక ప్రయోజనాలకు లోనుకావద్దని, అందరిని సమదృష్టితో చూడాలని, సమాజ అధ్యయనం జరగాలని అన్నారు. సామాజిక సమస్యలను తాత్వికతతో, తార్కికంగా, హేతుబద్దతతో పరిష్కరించాలని అన్నారు. సాహిత్యం ప్రజలకు నేరుగా కనెక్ట్ కావాలని, సమాజ పరివర్తనలో అటుపోట్లు సహజం అన్నారు. గుణాత్మక విద్య, వందకు వందశాతం అక్షరాస్యత అవసరం అన్నారు. విద్యార్థులు మాస్టర్‌జి సాహిత్యంపై పరిశోధనలు చేయాలన్నారు. విద్యకు మించిన ఆయుధం లేదని, విముక్తి పొందాలంటే నినాదాలకు పరిమితం కావద్దన్నారు. కార్యక్రమంలో గంగాధరి శ్రీరాములు, నిజామాబాద్ తెలంగాణ విశ్వవిద్యాలయ ఆచార్యులు ఆచార్యగుండెడప్పు కనకయ్య, హైదరాబాద్ మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్శిటీ ఆచార్యులు ఆచార్య జి.వి.రత్నాకర్, బోధనా బోధనేతర సిబ్బంది పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## రంగయ్య మృతితో పార్టీకి తీరనిలోటు



**బచ్చన్నపేట, డిసెంబరు 7 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలం వీఎస్ఆర్ నగర్ గ్రామానికిచెందిన సీపీఎం కార్యకర్త చింతల రంగయ్య మృతిచెందారు. గురువారం సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డిలు రంగయ్యమృతికి సంతాపం తెలియచేస్తూ ఆయన భౌతికకాయంపై ఎర్రజెండాను కప్పి పూలమాలవేసి నివాలులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రంగయ్య పార్టీలో చరుగానగ పనిచేసేవారని, రంగయ్య మృతితో పార్టీకి తీరని లోటు అన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్, నాయకులు అన్నెబోయిన శ్రీనివాస్, పర్వతం నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## దూరవిద్య పరీక్షల పరిశీలన..

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 7 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయ దూర విద్య పీజీ పరీక్షల నిర్వహణ తీరుతెన్నులను వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ గురువారం నగరంలోని లాల్‌బహదూర్ కళాశాలలో పరిశీలించారు.

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిని సన్మానించిన సర్పంచ్

**దేవరుప్పుల, డిసెంబరు 7 ప్రభాతవార్త :**

దేవరుప్పుల మండలం సీతారాంపురం గ్రామ సర్పంచ్ దేవరుప్పుల మండల యూత్ అధ్యక్షుడు బోనగిరి యాకస్వామి, పాలకుర్తి నియోజకవర్గం నుంచి నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఝన్సీ రెడ్డిలను హైదరాబాద్‌లోని వారి నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.

